ఈనాడు మహబూబాబాద్

సోమవారం 14 ఆగస్టు 2017 | 16 పేజీలు




సమాజమంతా కలిసి పనిచేస్తే దేశం అమృత భాండాగారమే! 16లో..

ప్రజాకవి జయరాజ్‌కు

సాహితీ పురస్కారం

ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం



మానుకోట, న్యూస్‌టుడే: మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వాగ్గేయకారుడు, గేయ రచయిత గొడిశాల జయరాజ్‌కు సాహితీ పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. పంద్రాగస్టు రోజున పురస్కారాన్ని అందజేస్తుంది. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే' ఆయనతో మాట్లాడింది. ప్రకృతి కవిగా, ప్రజాకవిగా ప్రభుత్వం ఈ సాహితీ పురస్కారంతో గుర్తింపునిచ్చిందన్నారు. చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రకృతికి సంబంధించిన రచనా వ్యాసంగాన్ని నిరంతరం కొనసాగిస్తానన్నారు.

మానుకోట బిడ్డగా.. సింగరేణి కార్మికుల గళంగా..

జయరాజ్ మహబూబాబాద్‌లోని గుమ్ముడూరులో 1964లో పేద కుటుంబంలో జన్మించారు. ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్ **మిగతా 2లో...**




తీజ్ సంబురాలు 7లో..


జాతీయ పతాకావిష్కరణ చేసేది వీరే



మహబూబాబాద్: పంద్రాగస్టున జిల్లాల వారీగా జెండాలను ఎగురవేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యఅతిథులను ఎంపిక చేసింది. వరంగల్ అర్బన్ జిల్లా **మిగతా 2లో...**

విజ్ఞానం వికసించట్లె..!





- ఆదరణకు నోచుకోని ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం
- అద్భుతమైన ప్రదర్శనలున్నా ప్రచారం కరవు
- విద్యార్థులకు చేరువ చేస్తే ఎంతో ప్రయోజనం

నైపుణ్యం కలిగిన విద్యార్థులపైనే రేపటి తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంది. వారిలో విజ్ఞానం పెంపొందించాలనేది ప్రభుత్వ ఆశయం. లక్ష్య సాధనలో భాగంగా లక్షలాది రూపాయలు వెచ్చించి సైన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది.. అవసరమైన మౌలిక వసతులను కల్పించింది. మిగిలిన బాధ్యత క్షేత్రస్థాయిలోని అధికారులదే.. విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహించి విద్యార్థులను ఆకర్షించాలి. వారిలోని జ్ఞాననేత్రాలు విచ్చుకొనేలా చేయాలి. సృజనాత్మక శక్తిని వెలికితీసి.. ప్రతిభకు సానబెట్టాలి. ఆ దిశగా ఆచరణ కొత్తపుంతలు తొక్కాలి..

ఈనాడు, వరంగల్

విద్యార్థులకు విషయ బోధనకన్నా దృశ్యం రూపంలో చూపితే ఏ విషయమైనా సులువుగా అర్థమవుతుంది. అందుకే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. వీటికి తోడు విద్యార్థులను ఉపాధ్యాయులు అప్పుడప్పుడు సైన్స్ సెంటర్లకు తీసుకెళతారు. కానీ వరంగల్ ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం విద్యార్థులకు చేరువ కాలేకపోతోంది. ఎన్నో శాస్త్ర సాంకేతిక అంశాలను, ప్రదర్శనలు అందుబాటులో ఉన్నా తగిన ప్రచారం లేక విజ్ఞాన కేంద్రం వెలవెలబోతోంది. కళ్ల ముందు ఖగోళ అద్భుతాలను నిలిపే ఈ కేంద్రానికొచ్చే సందర్శకుల సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలోని హంటర్ రోడ్డులో విజ్ఞాన కేంద్రం ఉన్న సంగతి వరంగల్ అయిదు జిల్లాల్లోని చాలా మంది ప్రజలకు తెలియకపోవడం గమనార్హం. విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రంపై ఉత్సుకతను పెంచి ప్రశ్నించే తత్వం, వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని, ఆలోచన విధానాన్ని **మిగతా 2లో...**

ఇవీ ప్రత్యేక ఆకర్షణలు

- వివిధ గ్రహాలపై బరువు ఎలా మారుతుందని తెలిపే పరికరం
- సైన్స్ ప్రాథమిక సూత్రాలను కళ్లకు కట్టే ఎన్నో వైవిధ్యమైన పరికరాలు
- సౌరమండల వ్యవస్థను చూపే దృశ్యాలు
- నీడలు గడ్డకట్టే విధానం
- భూమిపై మానవ పరిణామ క్రమాన్ని వివరించే అంశాలు
- భూకంపం అనుభూతిని పొందే వీలుగా ఒక సిములేటర్‌ను ఏర్పాటు చేశారు.

జిల్లాల వారీగా మంజూరైన ఇళ్లు

మహబూబాబాద్	1433
జయశంకర్	6106
వరంగల్ రూరల్	1605
జనగామ	1865
వరంగల్ అర్బన్	2659

అను గృహమెప్పుడో?

- ☛ నత్త నడకన సా..గుతున్న ఇళ్ల నిర్మాణాలు
- ☛ టెండర్ల ప్రక్రియ పూర్తయినా ముందుకురాని గుత్తేదారులు
- ☛ ఎదురుచూస్తున్న లబ్ధిదారులు



బయ్యారం మండలంలో నిర్మాణమవుతున్న ఇళ్లు

మహబూబాబాద్: (మహబూబాబాద్, న్యూస్‌టుడే)

ప్రభుత్వం గూడు లేని నిరుపేదలకు గృహ సౌకర్యం కల్పించాలని సంకల్పించింది. రెండు పడక గదుల ఇళ్లు నిర్మించాలని భావించింది. పేదల సొంతింటి కలను సాకారం చేయడానికి సర్కారు ముందడుగు వేసింది. ఇందుకోసం జిల్లాకు వేలాది ఇళ్లను మంజూరు చేసింది. నియోజకవర్గాల వారీగా పనులు ప్రారంభించాలని ఆదేశించింది. కానీ పనుల్లో జాప్యం జరుగుతోంది. కొన్ని చోట్ల స్థల సేకరణ జరగలేదు. మరి కొన్ని చోట్ల పనులకు టెండర్లు కాలేదు. పూర్తయిన చోట పనులు **మిగతా 2లో...**

విజ్ఞానం వికసించట్లే..!

(మొదటిపేజీ తరువాయి)

నత్తనడకన సాగుతున్నాయి. గుత్తేదారుల పెంపొందించడమే సైన్స్ సెంటర్ లక్ష్యం. కానీ విద్యార్థులు రాకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు.

69 ప్రదర్శనలు

రీజినల్ సైన్స్ సెంటర్ (ఆర్ఎస్‌సీ)ను 2015లో ప్రారంభించారు. విద్యార్థులకు ప్రయోజనకరంగా మారుతుందని భావించారు. హన్మకొండ హంటర్‌రోడ్డు లోని ఒక కొండపై చూడముచ్చటగొలిపే ఒక ఆకర్షణీయ భవనంలో రూ. 6 కోట్లతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో దాదాపు 69 అంశాలు ప్రదర్శనకు పెట్టారు. భౌతిక, రసాయనిక, జీవ వైవిధ్య అంశాలు, వాతావరణ మార్పులను తెలియజెప్పే విషయాలు, ప్రస్తుత కాలమాన పరిస్థితులకు సంబంధించిన ముఖ్యమైన సైన్స్ ఘట్టాలను పొందుపరిచారు. విద్యార్థులు వీటిని పరిశీలిస్తే సైన్స్‌పై ఎంతో అవగాహన వస్తుంది. తరగతి గదిలో చదివిన అంశాలను ప్రయోగాత్మకంగా చూస్తే విషయ పరిజ్ఞానం పెరుగుతుంది. ఇందులో ఎడ్యూశాట్ ఉపగ్రహం శాటిలైట్ ఇంటరాక్టివ్ టెర్మినల్ నెలకొల్పారు. దేశవ్యాప్తంగా 20 సైన్సు కేంద్రాలతో దృశ్య, శ్రవణ విధానంలో శాస్త్రవేత్తలు, విషయ నిపుణులు, విద్యార్థులు మాట్లాడుకోవచ్చు. ఇందులో ప్రవేశానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ. 5, ఇతరులకు రూ. 25 వసూలు చేస్తున్నారు. ఇక్కడున్న అద్దాలు వింత భ్రమను కలిగిస్తాయి. ఒక రైలు అనంతమైన బోగీలు కలిగి ఉన్న భ్రమ మనకు కల్గుతుంది.

ప్రచారంపై అశ్రద్ధ

కేంద్రం నిర్వాహకులు విద్యార్థులను ఆకర్షించడంపై ఏ మాత్రం శ్రద్ధ వహించడం లేదు. నిత్యం ఇక్కడకు వచ్చే సందర్శకుల సంఖ్య 150కు మించకపోవడం గమనార్హం. పైగా కేంద్రం ఎదురుగానే వన విజ్ఞాన కేంద్రం (జూపార్కు) కూడా ఉంది. ఇక్కడకు నిత్యం వేల సంఖ్యలో పాఠశాల విద్యార్థులు వరంగల్ ఉమ్మడి జిల్లాల నుంచే కాకుండా ఖమ్మం, కరీంనగర్, నల్గొండ, ఆదిలాబాద్‌తో పాటు, పొరుగు రాష్ట్రాల వారు కూడా వస్తుంటారు. కానీ అక్కడో సైన్స్ సెంటర్ ఉందన్న విషయం మాత్రం ఎవరికీ తెలియకపోవడం గమనార్హం. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత వరంగల్ అర్బన్ కలెక్టర్ ప్రాంతీయ విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. ప్రదర్శనలు బాగున్నాయని, పిల్లలకు చూపాలని, అందుకు నిర్వాహకులు తగిన ప్రచారం కల్పించాలని, సరిపడ గైడ్‌లను కూడా నియమించుకోవాలని, కేంద్రం ఆవరణలో సెమినార్లు నిర్వహించి పిల్లలకు అవగాహన కల్పించాలని చెప్పారు. కానీ ఆ దిశలో చర్యలు లేవు.

అక్కడ కళకళ.. ఇక్కడ వెలవెల

వరంగల్ ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నడుస్తోంది. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఏకైక సైన్స్ కేంద్రమిది. హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియం కూడా ప్రైవేటు ఆధీనంలో ఉంది. కానీ బిర్లా సైన్స్ మ్యూజియం నిత్యం వేలాది మంది విద్యార్థులతో కళకళలాడుతోంది. దీనిపై విస్తృత ప్రచారం చేయడంతో పొరుగు రాష్ట్రాల విద్యార్థులు వస్తున్నాయి. కానీ వరంగల్‌లోని కేంద్రంపై ప్రచారం లేకపోవడంతో నిత్యం వచ్చే సందర్శకుల సంఖ్య చాలా తక్కువ. శని, ఆదివారాల్లో మాత్రం 100 మందికిపైగా వస్తున్నారు. సాధారణ రోజుల్లో పరిస్థితి మరీ దారుణం. పదుల సంఖ్యలో కూడా రాకపోవడంతో సైన్స్ సెంటర్ ఫలితాలు ఆశించిన మేర విద్యార్థులకు చేరువ కాలేకపోతోంది. ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో ఇప్పటి వరకు ఒక ప్రత్యేక కార్యక్రమం కూడా చేపట్టలేదు. గతంలో పోల్చితే ప్రభుత్వం నిధులు భారీగా తగ్గించడంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టలేకపోతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ. 60 లక్షలు వస్తే ప్రస్తుతం రూ. 6లక్షలు వస్తున్నాయి.

పాఠశాలలకు లేఖలు పంపాం

– శ్రీనివాస్, రీజనల్ సైన్స్‌సెంటర్ ప్రాజెక్టు ఆఫీసర్

సైన్స్ సెంటర్‌కు ఎక్కువ మంది విద్యార్థులను రప్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పటికే జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా అన్ని జిల్లాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లేఖలు పంపాం. ప్రాంతీయ విజ్ఞాన కేంద్రాలను సందర్శించేలా పాఠశాలలు చొరవ తీసుకోవాలని కోరాం.

వరంగల్‌లో ఆగస్టు 20న మున్నూరుకాపు వధూవరుల వివాహ పరిచయ వేదిక

మున్నూరుకాపు కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో ఆగస్టు 6న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, ఖాజీపేట, వరంగల్.

ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి. డి. ఇవ్వబడును.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియజేస్తే రూ. 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ. 2100/-.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ. డి. ప్రూఫ్ (ఆధార్ కార్డ్/ పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-8-205, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, వరంగల్. ఫోన్ : 8008550132, కరీంనగర్ : 8008551132, నిజామాబాద్ : 8008551131, ఖమ్మం : 8008550131, మహబూబ్‌నగర్ : 8008551130, సూర్యాపేట్ : 9177147543, హైదరాబాద్ : 9100058123..

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్‌ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతర ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్దిష్ట రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupelli-pandiri.net

అను 'గృహ'మెప్పుడో?

(మొదటిపేజీ తరువాయి)

కొరత ప్రధాన సమస్యగా మారింది.

రానున్న విజయదశమి నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ ప్రభుత్వం భావిస్తోంది. పనులు చూస్తుంటే నత్తేనయం అనేలా కనిపిస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో 1433, జనగామలో 1865 , వరంగల్ అర్బన్‌లో 2659, వరంగల్ రూరల్‌లో 1605, జయశంకర్ భూపాలపల్లిలో 6106 చొప్పున ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసింది. అయిదు జిల్లాల్లో పూర్తిస్థాయిలో పనులు ప్రారంభంకాలేదు. కొన్నిచోట్ల టెండర్లు పూర్తికాలేదు. పూర్తైన కొద్ది పాటి ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. పనులను వేగవంతం చేయాలని పాలనాధికారులు నిత్యం ఇంజినీరింగ్‌శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. పనులు ఏయే దశల్లో ఉన్నాయి, ముందుకు సాగకపోవడానికి గల కారణాలు తెలుసుకుంటున్నారు.

తలనొప్పిగా స్థలాల గుర్తింపు

పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కావాల్సిన స్థలాన్ని గుర్తించడం అధికారులకు తలనొప్పిగా మారింది. గ్రామాల్లో అనువైన స్థలాలు లభించడం లేదు. ఉన్న స్థలాలు కాస్తులో ఉన్నాయి. వాటి జోలికి వెళ్లాలంటే అధికారులు ఆలోచిస్తున్నారు. అదేవిధంగా లబ్ధిదారుల ఎంపిక కూడా అధికారులకు కత్తిమీద సాములా మారింది. పల్లెల్లో గ్రామసభ పెట్టి లబ్ధిదారుల జాబితాలు చదివి వినిపిస్తున్నారు.. అయితే తమ కులానికి తక్కువగా కేటాయించారని, అనర్హులను ఎంపిక చేశారని పలువురు పేర్కొన్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపిక సరిగా జరగడం లేదు.

గుత్తేదారులు కావలెను

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో స్థలం గుర్తింపుతో పాటు, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కూడా పూర్తయింది. అయితే గుత్తేదారులు లేక పనులు జరగడం లేదు. వీరు ముందుకు రాకపోవడానికి ప్రధాన కారణం ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి కేటాయించిన నిధుల్లో ఒక్కో ఇంటికి వ్యయ భారం పెరిగి సుమారు రూ. 50 నుంచి రూ.లక్ష వరకు నష్టం వస్తుందని భావిస్తున్నారు. అయితే వారిని ప్రోత్సహించేందుకు సరిపడా ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని కూడా ఆదేశాలు ఇచ్చినప్పటికీ గుత్తేదారులు మాత్రం వెనకడుగు వేస్తున్నారు. ఫలితంగా పనుల్లో జాప్యం జరుగుతోంది.

జిల్లాల వారీగా ఇది పరిస్థితి..

● మహబూబాబాద్ జిల్లాకు ప్రభుత్వం 1433 రెండు పడక గదులు ఇళ్లను మంజూరు చేసింది. ఇందులో 1086 టెండర్లు పూర్తయ్యాయి. ఇందులో 309 ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

● వరంగల్ అర్బన్ జిల్లాకు 2659 ఇళ్లు మంజూరు కాగా 2,259 నిర్మాణాలకు టెండర్లు పూర్తయ్యాయి. కొన్ని నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి. చాలా ఇవి కూడా నత్తనడకన సాగుతున్నాయి. చాలా చోట్ల పనులు ప్రారంభం కాకపోవడంతో లబ్ధిదారులు నిరాశతో ఎదురు చూస్తున్నారు.

● వరంగల్ గ్రామీణ జిల్లాకు సుమారు 1605 ఇళ్లు మంజూరు అయ్యాయి. వీటిలో 805 ఇళ్లకు టెండర్లు పూర్తయ్యాయి. పనులు ఎక్కడా కూడా ప్రారంభం కాలేదు. నర్సంపేటలో వెయ్యి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సర్కార్ నిర్ణయించింది. ఇందుకు గాను సుమారు 22 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమిని ప్రభుత్వానికి అప్పగించారు. ఇంకా టెండర్లు పిలువలేదు.

● జనగామ జిల్లాకు 1865 ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో 996 నిర్మాణాలకు టెండర్లు పూర్తి చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తిలో 270 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. మిగతా చోట్ల పునాది రాయి పడలేదు.

ఇళ్ల నిర్మాణంలో పురోగతి

–కె.దామోదర్‌రెడ్డి జిల్లా సంయుక్త కలెక్టర్

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలకు గుత్తేదారుల సమస్య ఎదురవుతోంది. వీరిని ప్రభుత్వం ప్రోత్సహించేందుకు నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ఉచితంగా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది. జిల్లాలో దసరా నాటికి 200 ఇళ్లు నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తాం. పెద్దముప్పారం, నామాలపాడు, రామచంద్రాపురం, వెన్నారం, చిన్నముప్పారం గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం. కొన్ని గ్రామాల్లో ముందుకొస్తున్న గుత్తేదారులకు వాటి నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తున్నాం. ఇళ్ల బిల్లుల చెల్లింపు కోసం నిధుల సమస్య లేదు. ప్రభుత్వం రూ. 3.50 కోట్లు విడుదల చేసింది.

ప్రజాకవి జయరాజ్‌కు సాహితీ పురస్కారం

(మొదటిపేజీ తరువాయి)

వరకు మహబూబాబాద్‌లో చదివారు. విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న జయరాజ్ కళాకారుడిగా, గేయ రచయితగా గుర్తింపు తెచ్చుకున్నారు. మానుకోట కళాశాల ఎన్నికల్లో సాంస్కృతిక విభాగ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కొత్తగూడెంలో ఐటీఐ పూర్తి చేసి 1989లో సింగరేణిలో టెక్నీషియన్‌గా ఉద్యోగంలో చేరారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని సింగరేణి కార్యాలయంలో పని చేస్తున్నారు.

జగమెరిగిన ప్రజాకవి..

జయరాజు జగమెరిగిన ప్రజాకవి.. వాగ్గేయకారుడిగా, ప్రజల హృదయాలను దోచిన మనసుకవిగా ప్రసిద్ధిగాంచారు. ప్రకృతి రమణీయ దృశ్యాలను తన కలంలో నింపుకుని సాహిత్య విరజాజుల్ని పూయిస్తున్న పుడమి కవిగా, సామాజిక జాడ్యాలపై, అసమానతలపై గళమెత్తిన శ్రామిక గాయకుడిగా, చిన్న చిన్న పదాలతో మహాద్భుతాలు సృష్టించే మహాకవిగా పేరొందారు. ఆయన రాసిన 'వానమ్మా.. వానమ్మా.. ఒక్కసారన్నా వచ్చిపోవే వానమ్మా..' తెలంగాణ రైతాంగ బాధలకు, ఆవేదనలకు అద్దం పట్టేలా ఉండి ప్రజాదరణ పొందింది. తెలంగాణ ప్రత్యేక ఉద్యమ కాలంలో ప్రతిధ్వనించింది. సింగరేణి కార్మికుల సమస్యలపై, కష్టాలపై పలు పాటలు రాశారు. ఆర్.నారాయణమూర్తి నిర్మించిన 'దండోరా' తదితర సినిమాలకు పాటలు రాశారు. ప్రముఖ నటుడు మోహన్‌బాబు నటించిన 'అడవిలో అన్న' చిత్రంలో 'వందనాలమ్మా' అనే జయరాజ్ పాట బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పటి వరకు ఆయన విముక్తి పాటలు, వందనాలమ్మా, జయరాజ్ పాటలు, వసంతగీతం-1,2 , జ్ఞాపకాలు అనే పుస్తకాలను ప్రచురించారు. బాబాసాహెబ్ అంబేడ్కర్, పూలే, బుద్ధుడి జీవితాలపై ఆయన హిందీలో, తెలుగులో రాసిన పాటలు ప్రసిద్ధి పొందాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారం, సుజలాం-సుఫలాం తదితర పథకాలపై ఆయన రాసిన చెట్టు పాట, మొక్కలు నాటాలమ్మా, చెరువే ఆదరువు, నీరే ఆహారం పాటలు ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం జయరాజ్ ప్రకృతికి సంబంధించిన ఒక పుస్తకాన్ని వెలువరించే పనిలో ఉన్నారు.

జాతీయ పతాకావిష్కరణ చేసేది వీరే

(మొదటిపేజీ తరువాయి)

హన్మకొండలో జరిగే వేడుకలకు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. వరంగల్ గ్రామీణ జిల్లా వేడుకలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మహబూబాబాద్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీపీ.ఆచార్య, జనగామలో ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, జయశంకర్ భూపాలపల్లిలో శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి పురోగతిపై సమగ్రంగా ప్రసంగిస్తారు. ఇటీవల మంత్రి చందూలాల్‌కు జ్వరం రావడంతో ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. తనకు ఆరోగ్యం సహకరించడంలేదని చెప్పడంతో మహబూబాబాద్‌లో జరిగే వేడుకలకు బీపీ.ఆచార్య వస్తున్నారు.

సర్కారు దవాఖానా సేవలు.. అంతంత మాత్రమేనా..?



వరంగల్‌లోని సీకేఎం ప్రసూతి ఆసుపత్రిలో స్కానింగ్ కోసం గర్భిణుల నిరీక్షణ

- ఆస్పత్రుల్లో వైద్యుల కొరత
- కనాకష్టంగా మారుతున్న సేవలు
- కేసీఆర్ కిట్ పథకంతో పెరుగుతున్న ఇన్‌పేషెంట్లు
- పెరిగిన పని భారంతో సిబ్బందికీ ఇబ్బందులు

పరిశీలన

న్యూస్‌టుడే, శివనగర్

ప్రభుత్వ ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. ఒకపక్క వైద్యుల కొరత వెంటాడుతున్నా రోగుల వరద ఏ మాత్రం తగ్గడం లేదు. ప్రసూతి వైద్య సేవల కోసం ఇన్నాళ్లూ ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లిన మహిళలు కేసీఆర్ కిట్ పుణ్యమాని సర్కారు దవాఖానాలకు పరుగులు తీస్తున్నారు. ఆస్పత్రిలో చేరి వైద్య సేవలు పొందుతున్నవారి సంఖ్య పెరగడంతో అరకొరగా వైద్యులున్న ఆసుపత్రులకు ఇప్పుడు కొత్త కష్టం వచ్చింది. ఏ రోజూ వంద దాటని రోగులు ప్రస్తుతం వందల పైచిలుకు వస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోగులకు వైద్య సేవలందించడం కష్టంగా మారడంతో పాటు ఉన్న వైద్యులపై పని భారం పడుతోంది.

వరంగల్ ఉమ్మడి జిల్లాలో 8 ప్రభుత్వ సామాజిక ఆసుపత్రులున్నాయి. మహబూబాబాద్, జనగామ జిల్లా కేంద్రాల్లో ఏరియా ఆసుపత్రులు, వరంగల్ రూరల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు, వరంగల్ అర్బన్ జిల్లాలోని జీఎంహెచ్, సీకేఎం ఆసుపత్రుల్లో రోగుల తాకిడి ఎక్కువగా ఉంది. పెరగని వైద్యుల సంఖ్య, పెరుగుతున్న రోగులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలను అందించడంలో అధికారులు విఫలమవుతున్నారు.

సిబ్బంది సంఖ్య తక్కువే..

- వరంగల్‌లోని సీకేఎం ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యకు తగ్గట్టుగా వైద్యులు, సిబ్బంది లేరు. ప్రస్తుతం రోజూ ఓపీకి 300 నుంచి 600 మంది వరకు వస్తున్నారు. వీరికి తగినట్టుగా వైద్యులు, సిబ్బంది లేరు. ఆసుపత్రిలో జరిగే ప్రసవాల సంఖ్యకు తగట్టుగా వైద్యుల సంఖ్యను పెంచాలి. ప్రస్తుతం ఉన్న రెండు యూనిట్లకు తోడు మరో రెండు యూనిట్లను పెంచాలి. ఇందులో ఒక ప్రొఫెసర్, ఒక అసోసియేట్ ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు రేడియాలజిస్టులు, ఇద్దరు పిల్లల వైద్యులు, ఇద్దరు పెథాలజిస్టులు అవసరం. నవజాత శిశువుల సంరక్షణ కేంద్రంలో నలుగురు పిల్లల వైద్యులు, 15 మంది స్టాఫ్‌నర్సులు షిఫ్టుల వారీగా పనిచేస్తున్నారు. గైనకాలజిస్టులు ఇద్దరున్నారు. మరో 9 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పీడియాట్రీషియన్‌లు ఐదుగురున్నారు. అనెస్థటిస్టులు మరో ఐదుగురున్నారు. ఒక పోస్టు ఖాళీగా ఉంది. ఈ పరిస్థితులు మెరుగుపడాలంటే వెంటనే ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బందిని నియమించాలి. ప్రస్తుతం ఉన్న 100 పడకలను 200లకు పెంచాలి. పడకలకు అనుగుణంగా భవనాలు, పరికరాలు, ఇతర వసతులు కల్పించాలి.
- హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న 100 పడకలు పెరిగిన రోగుల కారణంగా ఏమాత్రం చాలడం లేదు. అదనంగా పడకలను ఏర్పాటు చేయడం వలన ప్రతి రోజు 180 మంది వరకు రోగులుంటున్నారు. రోజూ 300లకు పైన ఓపీకి వైద్య పరీక్షల నిమిత్తం రోగులు వస్తున్నారు. రోజు 30 వరకు ప్రసవాలు జరుగుతున్నాయి. అయితే ఇక్కడ వైద్యుల కొరత తీవ్రంగా వెక్కిరిస్తోంది. ఆసుపత్రిలో ఇద్దరు ప్రొఫెసర్లు, ఒక అసోసియేట్ ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్లు ప్రొఫెసర్లు, ఒక పీడియాట్రీషియన్, ఇద్దరు ఫార్మసిస్టులు, మూడు ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రోగుల సంఖ్య, ప్రసవాల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో అందరికీ వైద్య సేవలందించడం కష్టంగా మారుతోంది. తక్షణమే ప్రభుత్వం నియామకాలను చేపడితే పెరిగిన రోగులకు సేవలందించడం సులభమవుతుంది.

గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో..

మహబూబాబాద్ జిల్లా ఏజన్సీ ప్రాంతంలోని గూడూరు మండల కేంద్రం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి సొంత భవన నిర్మాణంలో జాప్యం కారణంగా అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. 30 పడకల ఈ ఆసుపత్రిలో గైనకాలజిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ మినహా మిగిలిన పోస్టులన్నీ ఉన్నాయి. అయితే అద్దె భవనంలో ఉండడం వలన కేవలం ఓపీ వైద్య సేవలను మాత్రమే అందిస్తున్నారు. 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తెస్తే స్థానికులకు పూర్తిస్తాయిలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి.

జనగామ ఏరియా ఆసుపత్రిలో..

100 పడకల జనగామ ఏరియా ఆసుపత్రి రోగులతో కిక్కిరిసిపోతోంది. ప్రస్తుతం ఉన్న పడకలు పెరుగుతున్న వారికి తగినట్లుగా లేవు. ఆసుపత్రిలో ప్రతి రోజు 700 వరకు ఓపీ వైద్య సేవలకు రోగులు వస్తున్నారు. అడ్మిషన్లు పెరిగాయి. ప్రసవాలు గతంలో కంటే ఎక్కువ అవుతున్నాయి. అయితే వారికి వైద్య పరీక్షలు, సేవలను అందించడానికి చాలినంత మంది వైద్య సిబ్బంది లేరు. ప్రస్తుతం ఆసుపత్రిలో 5 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, జనరల్ ఫిజీషియన్, రేడియాలజిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పెరుగుతున్న రోగులకు పూర్తిస్థాయిలో సేవలందించాలంటే కొత్తగా నిర్మాణం చేస్తున్న 150 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చి, వైద్యులు, సిబ్బందిని నియమించాలి.



సీకేఎం ఆసుపత్రిలో బాలింతలు

నర్సంపేటలో..

నర్సంపేటలోని ప్రభుత్వ పీహెచ్‌సీ, సామాజిక ఆరోగ్య కేంద్రంలో మొత్తం 80 పడకలు ఉన్నాయి. ప్రతి రోజు 400లకు మందికి పైగా వైద్య కోసం వస్తున్నారు. ప్రసవాలు కూడా భారీగా పెరిగాయి. అయితే ఆసుపత్రిలో ప్రసూతి వైద్యంకు కావాల్సిన వైద్యులు లేరు. దీంతో గర్భిణులకు పూర్తిస్తాయిలో వైద్య సేవలందడం లేదు. రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం అందాలంటే ఖాళీగా ఉన్న గైనకాలజిస్టు, ఒక అనెస్థటిస్టు పోస్టులను భర్తీచేయాలి.

పరకాలలో..

వరంగల్ రూరల్ జిల్లా పరకాలలోని 30 పడకల స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోజురోజుకూ పెరుగుతున్న రోగులతో మంచాలు దొరకడం లేదు. ప్రతిరోజు పరకాల చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా కాళేశ్వరం, మహదేవ్‌పూర్, మహరాష్ట్రలోని సిరంచ తదితర ప్రాంతాల నుంచి రోగులు ప్రసూతి వైద్యం కోసం ఇక్కడికి వస్తారు. ప్రతి రోజు 300 మందికి పైగా ఓపీకి వస్తున్నారు. భవనం ఇరకుగా ఉండటం వలన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఒక అనెస్థటిస్టు, గైనకాలజిస్టు పోస్టులను భర్తీ చేయాలని స్థానిక రోగులు కోరుతున్నారు. అలాగే 30 పడకల నుంచి 100 పడకలకు ఆసుపత్రి స్థాయిని పెంచాలని కోరుతున్నారు.

మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో..

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో కేసీఆర్ కిట్ నేపథ్యంలో రోగుల సంఖ్య పెరిగింది. నానాటికీ పెరుగుతున్న రోగుల రద్దీకనుగుణంగా గదులు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే నేత్ర, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను మూడు నెలలుగా నిలిపివేశారు. దీంతో రోగులు ఖమ్మం, వరంగల్ వెళ్తున్నారు. 100 పడకలున్న ఏరియా ఆసుపత్రి పెద్దాసుపత్రితో సమానంగా సేవలు అందిస్తోంది. రోజుకు 250 మంది వరకు రోగులు రావడం, 150 మందికి ఇన్‌పేషెంట్లుగా చేరుతున్నారు. ఒక్కో మంచానికి ఇద్దరు చొప్పున ఉండాల్సి వస్తోంది. రోజూ 10 మందికిపైగా శస్త్రచికిత్సలు చేస్తున్నారు. రక్తనిధి కేంద్రం ఉన్నా అందులో రక్త నిల్వలు లేకపోవడంతో తెప్పించడంలో అధికారులు విఫలం అవుతున్నారు.

చిట్యాలలో..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాలలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రసూతి సేవల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రస్తుతానికి ఈ ఆసుపత్రిలో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది కొరత లేదు. అయితే పెరుగుతున్న రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలందించాలంటే నిర్మాణంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని త్వరగా పూర్తిచేయాలి.

ములుగులో..

జయశంకర్ భూపాపల్లి జిల్లా ములుగు కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి రోజూ 400 మందికి పైగా వైద్యం కోసం వస్తున్నారు. పడకలు పెంచిన ప్రభుత్వం వైద్యులను నియమించలేదు. దీంతో ఉన్న వైద్యులపై రోగుల భారం పడుతోంది. ప్రతి నెలా వందకుపైగా ప్రసవాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అవసరాన్ని బట్టి 8 మంది వైద్యులు, ఒక హెడ్ నర్సు, ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లు, రేడియోగ్రాఫర్, ఇద్దరు ఫార్మసిస్టులు, 20 మంది స్టాఫ్‌నర్సులు కావాలి. అలాగే ఆసుపత్రికి తగినట్టుగా పారిశుద్ధ్య సిబ్బంది లేరు.

వర్ధన్నపేటలో..

వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేటలోని 10 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పూర్తిస్థాయి వైద్యం అందడం లేదు. ఇటీవల రోగుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ప్రతి రోజు 200 మంది వరకు వైద్యం కోసం వస్తున్నారు. ప్రతి నెలా 160 వరకు ప్రసవాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వైద్యులకు అదనంగా పీడియాట్రిషియన్, గైనకాలజిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, రేడియాలజిస్టులను నియంచాలి.

ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో

పూర్తి అటవీ ప్రాంతంలో ఉన్న ఏటూరునాగారంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల స్థాయికి పెంచినా అందుకు తగ్గట్టుగా వైద్యులను నియమించలేదు. ఆసుపత్రి సూపరింటెండెంట్ మినహా అందరూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేవారే. జనర్ ఫిజీషియన్ లేక దంత వైద్యురాలికి సూపరింటెండెంట్‌గా బాధ్యతలిచ్చారు. ఆసుపత్రికి సాధారణ రోజుల్లోనే రోజు 300 మందికి పైగా వచ్చే రోగులు ఇటలీవల కేసీఆర్ కిట్ పథకం నేపథ్యంలో 800 వరకు పెరిగారు. ఫార్మసిస్టు లేక స్టాప్‌నర్సు ఆ పని చేస్తున్నారు. పెరిగిన రోగులకు పడకలు సరిపోవడంలేదు. దీంతో అత్యవసరం అనుకున్నవారికే ప్రసవాలు చేస్తున్నారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో ఇద్దరు పిల్లల వైద్యులుండాలి. కానీ లేరు. దీంతో స్థానికంగా ఇద్దరు వైద్యులకు శిక్షణ ఇచ్చి బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఆసుపత్రిలోని రోగులందరికీ వైద్య సేవలందించాలంటే ఒక జనరల్ ఫిజీషియన్, ఒక జనరల్ సర్జన్, ఒకగైనకాలజిస్టు, ఒక ఫార్మసిస్టు, ఇద్దరు పిల్లల వైద్యులను నియామకం చేయాలి.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లోని 50 పడకల ఆరోగ్య కేంద్రం రోగులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలందించలేకపోతోంది. ఇటీవల కేసీఆర్ కిట్‌తో రోగుల సంఖ్య భారీగా పెరిగి ప్రతి రోజు 200 మందికి పైగా రోగులు కోసం వస్తున్నారు. జనరల్ ఫిజీషియన్, ఒక గైనకాలజిస్టు, ఒక పిల్లల వైద్యుడిని నియమించాలి.

ఉల్లి.. ధర లొల్లి..!

- **హోల్‌సేల్‌లో కిలో రూ.30**
- **రైతుబజార్లలో రూ.35**
- **రిటైల్‌గా రూ.40**

వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: వరంగల్‌లోని హంటర్ రోడ్డు కిరువైపులా మొన్నటివరకు కిలో రూ.10 చొప్పున ఉల్లిగడ్డలను విక్రయించడం చూశాం. ప్రస్తుతం పరిస్థితి మారింది. ఇపుడు 3 కిలోలను రూ.100 చొప్పున విక్రయిస్తున్నారు. ఒక్కసారిగా వారం రోజుల్లోనే ఉల్లిఘాటు జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అనూహ్యంగా ఉల్లి ధరలు పెరగడంతో కోనుగోలుదారులు బెంబేలెత్తుతున్నారు. వరంగల్‌లోని పాత బీటుబజార్‌లో 15 మంది వ్యాపారులు ఉల్లిని హోల్‌సేల్‌గా విక్రయిస్తారు. వీరిలో నలుగురు పెద్ద మొత్తంలో క్రయవిక్రయాలు చేస్తుంటారు. వీరి వద్ద నాణ్యత కలిగిన ఉల్లిగడ్డ కిలోకు రూ.28 నుంచి రూ.30 వరకు విక్రయిస్తున్నారు. ఓ మోస్తరుగా ఉన్న గడ్డల్ని రైతుబజార్లలో రూ.35 చొప్పున అమ్ముతున్నారు. ఇక రిటైల్ మార్కెట్లో కిలో 40కి చేరింది. నాణ్యత అంతగా లేని రెండో రకం ఉల్లి హోల్‌సేల్‌లో కిలో రూ.25 నుంచి రూ.26 చొప్పున అమ్ముడవుతోంది. గత నెలలో కిలో రూ.10 నుంచి రూ.15 మధ్యలోనే ఉండగా ప్రస్తుతం మూడింతల ధరలు పెరిగాయి. వరంగల్‌కు ఉల్లిగడ్డలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు, మహారాష్ట్రలోని నాసిక్‌తో పాటు అసన్‌సోల్, ఏవుల్లా, మన్మాడ్, లాసల్‌గాం, అహ్మద్‌నగర్ నుంచి ఎక్కువగా దిగుమతి అవుతోంది. కర్నూలు నుంచే రోజూ కనీసం 6 లారీల సరకు దిగుమతి అవుతోంది. ప్రస్తుతం వారం రోజులకు ఒక్క లారీ కూడ రావడంలేదని హోల్‌సేల్ వ్యాపారి మహ్మద్ అలీ చెబుతున్నారు. కర్నూలులో పంట దెబ్బతినడం వల్లే ధరలు అమాంతం పెరిగాయని ఆయన వివరించారు. మార్చి వరకు వచ్చిన పంట ఇప్పుడు మార్కెట్‌కు వస్తోందని, కొత్త పంట దీపావళి పండగకి వస్తుందన్నారు. కర్నూలులో 70 శాతం పంటలు దెబ్బతిన్నాయని ఆయన వివరించారు. అయితే కోల్‌కతాకు ఎక్కువగా ఎగుమతి అవుతోందని పేర్కొన్నారు.



మహబూబాబాద్

తెరపై ఈనాడు

మహబూబాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: ముకుంద -గౌతమ్‌నంద, వెంకట్రామ -జయ జానకి నాయక, శ్రీనివాస్ -నేనే రాజు నేనే మంత్రి, లక్ష్మి -ఫిదా

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా..!



సర్వేపల్లి విగ్రహం సమీపంలో..

మహబూబాబాద్, న్యూస్‌టుడే: నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారుల మధ్య ఉన్న విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నా విద్యుత్తు శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మహబూబాబాద్-తొర్రూరు ప్రధాన రహదారితో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం వెళ్లే రోడ్డులో కూడా రహదారుల మధ్య విద్యుత్తు స్తంభాలున్నాయి. కొన్ని చోట్ల వాటిని తొలగించి రోడ్లు వేయాల్సి ఉన్నా అలా చేయడం లేదు. రాత్రి సమయాల్లో స్తంభాలను గుర్తించని ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పాటైన అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఆ స్తంభాలను పక్కకు తరలించకుండా అలాగే వదిలేస్తే ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు.

ఫోకస్



కృష్ణ కాలనీకి వెళ్లే రోడ్డుపై



తరచూ ప్రమాదాలు జరుగుతోంది ఇక్కడే..



ఇందిరా కాలనీ సమీపంలో



రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా..

ఆసుపత్రి సమాచారం

మహబూబాబాద్ రూరల్ మహబూబాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: ● ఓపీ పనివేళలు: ఓపీ విభాగం ఉదయం9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటుంది. ● అందుబాటులో ఉండే వైద్యులు: ● ప్రధాన వైద్యాధికారి: భీంసాగర్ ● స్త్రీల శస్త్రచికిత్స విభాగం : వెంకట్రాములు, వీరన్న, మాలతీరెడ్డి, పూర్ణిమ, ఎన్.కవిత, పి.కవిత ● చిన్నపిల్లల వైద్య నిపుణులు: జగదీశ్వర్, మధుసూదన్‌రావు, భీంసాగర్ ● జనరల్ ఫిజిషియన్ : బాలునాయక్ ● శస్త్రచికిత్స నిపుణులు: పర్కాల వినిల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు ● కీళ్లు, ఎముకల వైద్య నిపుణులు: కల్వకూరి చంద్రశేఖర్ ● అనస్తీషియా (మత్తు) నిపుణులు : చింత రమేశ్, సాయిబాబా, శిరీశ్ ● జనరల్ వైద్య నిపుణులు: వైదేహి ● దంతవైద్య నిపుణులు: రాజ్‌కుమార్, అన్నపూర్ణ ● కంటివైద్య నిపుణులు : సురేందర్, సత్యనారాయణ● మెడికల్ డ్యూటీ డాక్టరు : వీరన్న

ప్రత్యేక నవజాత శిశు చికిత్సా కేంద్రం: నోడల్ అధికారి డాక్టరు జగదీశ్వర్, వైద్యులు ప్రమోద్‌రెడ్డి, చక్రవర్తి, రేఖ, స్రవంతి అందుబాటులో ఉంటారు.

● అదనపు సమాచారం కోసం ఆర్‌ఎంవో డాక్టరు భీంసాగర్ ఆసుపత్రి ఫోన్ నెం. 08719- 240403లో సంప్రదించవచ్చు.

గ్యాస్ సరఫరా

మహబూబాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు బుక్ చేసుకున్న రెండు రోజులకు సిలిండర్లు సరఫరా చేయనున్నట్లు హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ అనురాధ తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదుకు 96660 23456 ఫోన్ నెంబరులో, పూర్తి వివరాలకు 08719-240220 నెంబరుకు సంప్రదించాలన్నారు.

● స్థానిక శ్రీధర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ బుక్ చేసుకున్న పట్టణ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన వినియోగదారులకు 24గంటల్లో సిలిండర్లు సరఫరా చేస్తున్నట్లు ఏజెన్సీ మేనేజర్ అరవింద్‌రెడ్డి తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదుకు 98488 24365 నెంబరులో, పూర్తి వివరాలకు 08719-243330 ఫోన్ నెంబరులో సంప్రదించాలన్నారు

వాటర్ ప్లాంట్ ప్రారంభం

కొల్లాపురం(గూడూరు), న్యూస్‌టుడే: కొల్లాపురంలో ఆదివారం వాటర్‌ప్లాంట్‌ను సర్పంచి జిల్లా యాకయ్య ప్రారంభించారు. ఏకగ్రీవ గ్రామ పంచాయతీకి వచ్చిన నిధుల్లో రూ.2.80 లక్షలతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను సర్పంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతి పరిధిలో ఏర్పాటుచేసిన ప్లాంట్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచి పిన్నింటి రజిత, ఎంపీటీసీ సభ్యురాలు లూనావత్ అనిత, కార్యదర్శి మల్లేశ్, గ్రామస్థులు రామారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఉద్యమించాలి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: ఉద్యోగులు, ఉపాధ్యాయులు వీధిన పడకముందే సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగముని కోరారు. ఆదివారం మహబూబాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానం రద్దు చేయకుంటే దశలవారీగా పోరాటాలు కొనసాగించేందుకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రవి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరన్న, అశోక్, ఓంకార్, యోగి, రఫీ, రమేశ్, మురళి పాల్గొన్నారు.

విలీనం చేయాలనే ఆలోచన విరమించుకోవాలి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: గ్రామ రెవెన్యూ అధికారుల(వీఆర్వో)ను వ్యవసాయ శాఖలో విలీనం చేయాలనే ప్రభుత్వం ఆలోచనను విరమించుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమరేందర్‌రెడ్డి, జి.మల్లయ్య కోరారు. తాము రెవెన్యూ శాఖలోనే కొనసాగుతామని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆలోచన విరమించకుంటే తదుపరి కార్యక్రమ కార్యాచరణపై చర్చించి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

ముత్యాలమ్మకు బోనాలు



వర్షంలో బోనాలతో వస్తున్న భక్తులు

కేసముద్రం, న్యూస్‌టుడే: తమను చల్లంగా చూడు తల్లీ అంటూ శివ సత్తుల పూనకాలు.. పోతురాజుల చిందుల నడుమ ఆదివారం కేసముద్రం మండల కేంద్రంలో ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా జరుపుకొన్నారు. వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల నుంచి కాపాడాలని, పాడి పంటలు చల్లగా ఉండాలని ప్రతి సంవత్సరం శ్రావణ మాసం ప్రారంభంలో నిర్వహించే బోనాల పండుగలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంగళ వాయిద్యాల మధ్య గ్రామ శివారులోని ముత్యాలమ్మ ఆలయానికి బోనాలతో మహిళలు తరలి వచ్చారు. అమ్మవారికి చీరలు, పసుపు, కుంకుమ, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రంతో పాటు ఇనుగుర్తి, కల్వల గ్రామంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో సర్పంచి అల్లం రమ, ఎంపీటీసీ సభ్యులు గుంజపొడుగు మంగమ్మ, గుగులోతు సునిత, అల్లం నాగేశ్వర్‌రావు, కొమ్మన్న, గుగులోతు వీరూనాయక్, రఫీ, తాజుద్దీన్, నల్ల కిరణ్, ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మునిగలవీడు(నెల్లికుదురు), న్యూస్‌టుడే: మండలంలోని మునిగలవీడులో గతేడాది నూతనంగా నిర్మించిన ఆలయంలో మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆదివారం ఘనంగా బోనాలు పండుగ నిర్వహించారు. శ్రీరామ భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఆలయం ఎదుట బైండ్ల రామలింగయ్యతో చంద్రపట్నం వేయించారు. గ్రామంలోని మహిళలు నూతన వస్త్రాలను అమ్మవారికి బహూకరించారు. అనంతరం శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్లతో కేరింతల ర్యాలీలు నిర్వహించి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి ముత్యాలమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



ముత్యాలమ్మ ఆలయంలో...

భక్తిశ్రద్ధలతో నాగులమ్మకు పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మహబూబాబాద్, న్యూస్‌టుడే: పట్టణంలోని శిఖార్‌ఖానగడ్డ ప్రాంతంలోని నాగులమ్మ ఆలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రావణమాసం ఉత్సవాల సందర్భంగా ఉపవాస దీక్షలు పాటిస్తున్న పట్టణంలోని వివిధ ప్రాతాలకు చెందిన మహిళలు నాగులమ్మకు క్షీరాభిషేకం చేసి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఆలయం భక్తులతో సందడిగా మారింది.

ఎస్సారెస్పీ కాలువలకు మహర్దశ

డోర్నకల్, న్యూస్‌టుడే: డోర్నకల్, కురవి మండలాల్లోని ఎస్సారెస్పీ కాలువలకు మహర్దశ ఏర్పడనుందని తెరాస పట్టణాధ్యక్షుడు వాంకుడోతు వీరన్న తెలిపారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ మొదటి దశ కింద ఉన్న కాలువలను పూర్తి స్థాయిలో బాగు చేసి చెరువులు, కుంటలు నింపే కార్యాచరణ త్వరలోనే కార్యరూపం దాల్చనుందని చెప్పారు. గత కొన్నేళ్లుగా శిథిలమైన కాలువలు ఏటా రైతుల ఆశలపై నీళ్లు చల్లుతుండటంతో చలించిన స్థానిక శాసనసభ్యుడు రెడ్యానాయక్ నియోజకవర్గ రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి కష్టాలను భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావుని తీసుకొచ్చి చూపెట్టిన వైనాన్ని ప్రస్తావించారు. స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను కాలువల స్థితిగతులు, సమీపంలోని చెరువులు, కుంటల వివరాలతో పాటు మరమ్మతులకు అవసరమైన నిధుల గురించి అంచనా వ్యయం రూపొందించి సమగ్ర నివేదిక సమర్పించాలన్నారని గుర్తు చేశారు. కురవిలో శ్రీవీరభద్రస్వామి దేవాలయం సందర్శనకు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సారెస్పీ కాలువల ద్వారా డోర్నకల్ ప్రాంతానికి నీరందించే బాధ్యత తనదని పేర్కొన్నట్లుగానే ప్రభుత్వం రూ.58 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే అన్నదాతల కల నెరవేరబోతుందన్నారు. ఇందుకు చొరవ చూపిన శాసనసభ్యుడు రెడ్యానాయక్‌కు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు ప్రభుత్వం పెద్దపీట

మహబూబాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని, రాయితీపై ట్రాక్టర్లు అందజేస్తోందని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలేరు గ్రామంలో కాలేరు ఉపేంద్రకు రాయితీపై మంజూరైన ట్రాక్టరును ఆయన అందజేశారు.

మహబూబాబాద్

వసతిగృహంలో వసతులు నిల్..!

➠ ఆరుబయట లేకుంటే ఇరుకు గదుల్లోనే భోజనాలు

➠ 630 మంది విద్యార్థులకు తప్పని అవస్థలు

మహబూబాబాద్, న్యూస్‌టుడే: సుమారు ఆరు వందల మందికి పైగా విద్యార్థులున్న జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే గదుల కొరతతో ఇరుకైన గదుల్లోనే చదువుతో పాటు, అక్కడే నిద్రిస్తున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసేందుకు అవస్థలు తప్పడం లేదు. మూడు నుంచి పదో తరగతి దాకా ఉన్న విద్యాలయంలో 630 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం 24 గదులు ఉన్నా ప్రస్తుతం 19 గదులు మాత్రమే వినియోగించుకుంటున్నారు. ఇరుకైన గదుల్లో 20 మంది విద్యార్థులకు మించి ఎక్కువ మందికి సౌకర్యం కల్పించడం కష్టంగా మారింది. అలాంటి గదిలోనే విద్యార్థులకు తరగతులను బోధిస్తున్నారు. ఆ గదిలోనే విద్యార్థుల వస్తువులు, పుస్తకాలున్నాయి. తరగతి గదిలో విద్యార్థులంతా కూర్చుంటే ఒక్కోసారి కాలు కదపలేని స్థితి ఎదురవుతోంది. దీంతో విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. భోజనం కోసం ప్రత్యేక డైనింగ్ హాల్ లేకపోవడంతో సుమారు 630 మంది విద్యార్థులు ఆరు బయట భోజనాలు చేస్తున్నారు. మరికొందరు తరగతి గదుల్లో భోజనం చేయడంతో గదులు అపరిశుభ్రంగా మారుతున్నాయి. విద్యాలయంలో తాత్కాలికంగా వసతి సౌకర్యం కల్పించేందుకు రెండో అంతస్తుల్లో రేకుల షెడ్డు పూర్తిగా వేయకపోవడంతో వర్షమొసే నీరు ఆ గదుల్లోకి వెళుతోంది. దీంతో విద్యార్థుల పుస్తకాలు, దుస్తులు తడుస్తున్నాయి. సమస్యల పరిష్కారానికి పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.



తరగతి గదిలోనే భోజనాలు చేస్తున్న విద్యార్థులు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

పి.నర్సయ్య, ప్రధానోపాధ్యాయుడు

ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వసతులు సరిపోవడం లేదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెప్పారు. పది నెలల క్రితం డార్మెటరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్య తీరాలంటే అదనంగా ఎనిమిది గదులు నిర్మించాల్సి ఉంది.

శంకుస్థాపన చేసి వదిలేశారు..

గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల డార్మెటరీ భవన నిర్మాణానికి ఏటూర్‌నాగారం ఐటీడీఏ నుంచి రూ.కోటి మంజూరయ్యాయి. 2016 అక్టోబర్ 26న ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేసి సుమారు పది నెలలు గడుస్తోంది. అయితే నేటికీ భవన నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. డార్మెటరీ భవన నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యల నుంచి కొంత ఉపశమనం లభిస్తుందని ఆశిస్తే పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. నిధులొచ్చినా నిర్మాణ పనులు ప్రారంభించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అధికారులు నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.



డార్మెటరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం



ఆరుబయట భోజనం చేస్తున్న విద్యార్థులు

చెట్లద్వారానే మెరుగైన ఆరోగ్యం

మహబూబాబాద్, న్యూస్‌టుడే: చెట్లు ఉన్న ప్రాంతంలో చదువుకున్న విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ రత్నమాల అన్నారు. జీవ వైవిధ్య కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కళాశాలలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చెట్ల ఆవశ్యకతను తమ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జీవవైవిధ్య కమిటీ సమన్వయకర్త ధైద వెంకన్న , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బహిరంగ సభ విజయవంతం చేయాలి

మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 18న నిర్వహించనున్న తెలంగాణ ఇంటి పార్టీ జిల్లా స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా బాధ్యులు శంకర్‌చౌహాన్ కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ కారుడు డాక్టర్ చెరకు సుధాకర్ నాయకత్వంలో ఆవిర్భవించిన తెలంగాణ ఇంటి పార్టీ సామాజిక తెలంగాణ లక్ష్యంగా ఉద్యమిస్తుందని ఆయన పేర్కొన్నారు. బహుజన సామాజిక వర్గాల చైతన్యం కోసం ఆవిర్భవించిన ఈ పార్టీని బలోపేతం చేసేందుకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు గాంధీపార్కులో నిర్వహించే బహిరంగ సభకు తరలిరావాలని కోరారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నర్సింహులగూడెం (నెల్లికుదురు), న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన ఘటన మండలంలోని నర్సింహులగూడెంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చినపాక ఉప్పలయ్యకు చెందిన గేదె మేతకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచి పి.నారాయణ కోరారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

మహబూబాబాద్ క్రైం, న్యూస్‌టుడే: జిల్లాలో గుట్కా, అంబర్ అక్రమ రవాణా నియంత్రణ కోసం ఆదివారం విస్తృతంగా దాడులు చేసి, కేసునమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో అక్రమ వ్యాపారం ప్రత్యేక దృష్టితో దాడులు చేస్తున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ టౌన్, రూరల్, గార్ల, కేసముద్రం, బయ్యారం, డోర్నకల్, గూడూర్, కొత్తగూడ, సీరోల్, చిన్నగూడూర్, గంగారం పోలీసు స్టేషన్ పరిధిలోని 22 దుకాణాలపై దాడులు చేసినట్లు వివరించారు. వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు వివరించారు. దాడుల్లో మహబూబాబాద్, తొర్రూర్ డీఎస్పీలు రాజమహేంద్రనాయక్, రాజరత్నంలు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఉప్పరపల్లి(కేసముద్రం), న్యూస్‌టుడే: ఉప్పరపల్లి గ్రామంలోని యూత్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోమాకుల సంతోష్, ప్రధాన కార్యదర్శిగా పబ్బతి రాజేందర్‌గౌడ్, కార్యదర్శిగా పలుస రాజ్‌గౌడ్, కోశాధికారిగా ఎటురోజు రాజు, సలహాదారులుగా కట్ల పాపయ్య, ముదురుకోల రమేశ్, పలుస వెంకన్నలను ఎనుకున్నట్లు తెలిపారు.

సరైన న్యాయం చేయండి

మరిపెడ, న్యూస్‌టుడే: మాకు న్యాయం చేయండి.. సరైన పరిహారం అందకుంటే మేం జీవించలేమని మరిపెడ శివారు ఎస్సారెస్పీ సాగునీటి కాలువల భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డోర్నకల్ శాసనసభ్యుడు రెడ్యానాయక్, జిల్లా పాలనాధికారుల హామీ మేరకు తాము పరిహారం అందకముందే సాగునీటి కాలువలు తవ్వేందుకు తమ భూములు అందజేశామన్నారు. ప్రభుత్వం నిర్వాసితులకు అదనపు పరిహారం అందజేయాల్సి ఉండగా తమ భూముల విలువలో పావలా వంతు పరిహారం అందే పరిస్థితి కనిపించడం లేదని రైతులు నేతావత్ నాగేశ్వరరావు, భీంజి, రాంకోటి, రెడ్యా, రాంసింగ్, హూనా, రాములులు అన్నారు. 563 జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న తమ భూములు ఇప్పటికే వ్యవసాయేతర అవసరాలకు వినియోగించబడుతున్నాయని పరిసర ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలకు విక్రయించారని పేర్కొన్నారు. ఇటీవల జిల్లా అధికారులు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని పరిహారం అందజేసేందుకు సమాయత్తమవుతోందని, తమ భూములకు సరైన విలువ ఇప్పిస్తానని శాసనసభ్యుడు రెడ్యానాయక్ ఇచ్చిన హామీ మేరకు తాము ముందస్తు తవ్వకం పనులకు అంగీకరించామన్నారు. తమ భూముల విలువ ప్రకారం కాకుండా గ్రామం యూనిట్‌గా చేసి ఎకరానికి కేవలం రూ.17 లక్షల చొప్పున పరిహారమిస్తామని అధికారులంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములకు సరైన పరిహారం అందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

సంస్కృతి సంప్రదాయాలను రక్షించుకోవాలి



మహబూబాబాద్ తీజ్ ఉత్సవంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

పత్తిపాక(మహబూబాబాద్), న్యూస్‌టుడే: గిరిజనులు సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. తీజ్ ఉత్సవంలో భాగంగా పట్టణంలోని పత్తిపాక శివారు వినాయకతండాలో నిర్వహించిన వేడుకలో ఆయన మాట్లాడారు. ప్రతి ఏడాది ఇదే ఉత్సాహంతో అన్ని తండాల్లో వేడుకలను వైభవంగా నిర్వహించడం ద్వారా భవిష్యత్తు తరాలకు కూడా మన సంస్కృతి, సంప్రదాయాలు తెలుస్తాయన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిల్లీ అధికార ప్రతినిధి తేజావత్ రాంచంద్రూనాయక్, స్థానిక వార్డు కౌన్సిలర్ బానోతు స్వాతి, డాక్టర్ నెహ్రూరాథోడ్, మాజీ సర్పంచి నెహ్రూనాయక్, తండా పెద్దలు పాల్గొన్నారు.

★ 27వ వార్డు పరిధిలోని భవానీనగర్ తండాలో నిర్వహించిన తీజ్ వేడుకలో ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్, పురపాలక ఛైర్‌పర్సన్ భూక్యా ఉమ, వార్డు కౌన్సిలర్ భూక్యా లక్ష్మి పాల్గొన్నారు. కేటీఆర్‌నగర్ కాలనీలో నిర్వహించిన తీజ్ వేడుకలో దిల్లీ అధికార ప్రతినిధి రాంచంద్రూనాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుగులోతు సుచిత్ర, ఎమ్మార్పీఎస్ తెలంగాణ జిల్లా కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య పాల్గొన్నారు. మండలంలోని శనగపురం శివారు బోడ తండాలో నిర్వహించిన తీజ్ వేడుకలో జిల్లా సంయుక్త కలెక్టర్ కె.దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసముద్రం, న్యూస్‌టుడే: కేసముద్రం(వి) గ్రామంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఆదివారం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తీజ్ వేడుకలకు హాజరయ్యారు. కాలనీలో మంచను ఏర్పాటు చేసి దానిపై గోధుమ గింజలతో కూడిన బుట్టలు ఏర్పాటు చేసి పది రోజులుగా ప్రత్యేక పూజలు చేశారు. బుట్టల్లో పెరిగిన గోధుమ నారును ఆదివారం ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్‌ఛైర్మన్ వోలం చంద్రమోహన్, మాజీ జడ్పీటీసీ సభ్యులు సురేందర్, కోఆప్షన్ సభ్యులు నజీర్, బానోతు వెంకన్న, కొమ్మన్న, బట్టు శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు లకావతు సునిత, అజ్మీర దీప్లా తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్: గిరిజనుల సంప్రదాయ పండుగ తీజ్ వేడుకను ఆదివారం వేమునూరులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆంగోతు కిషన్‌నాయక్, ఎంపీటీసీ సభ్యుడు గుగులోతు రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ మంగీలాల్, తండా పెద్దలు పాల్గొన్నారు.

YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, PAINTS, HOMEO
GIFTS, COURIERS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై., ✆ 82978 57530.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 88859 88884.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

BUILDING & CONSTRUCTION

SEPTIC TANK CLEANING

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు Cont: 9849145043, 9866584455.

COMPUTER EDUCATION

ఫ్రీడమ్ ఆఫర్ PGDCA, Tally, బ్యూటీషియన్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ, సర్టిఫికెట్ ఇవ్వబడును. 100 అడ్మిషన్లకు మాత్రమే. సంప్ర: మైండ్‌సాఫ్ట్ కంప్యూటర్స్, చౌరస్తా, Wgl. 9849691729.

EDUCATION

కేవలం 2 1/2 నెలల్లోనే ఇంటర్/డిగ్రీ, బి.టెక్, ఎమ్‌టెక్, MBA, M.Phil. P.HD. పూర్తి Eligible for Govt & Private Jobs. C/o. DSR కాలేజి, HNK 9346634381.

లైఫ్‌లైన్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో Admissions are in progress. GNM 3 సం॥రాల కోర్సు. విద్యార్హత: ఇంటర్, SC, ST, BC & మైనర్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణ. సంప్ర॥ లైఫ్‌లైన్ హాస్పిటల్. # 2-4-152, పాత బస్‌డిపో, రాంనగర్, హన్మకొండ. సెల్: 9963050736.

HOME TUTIONS

Teach Home Tutions 10th, Inter 1st & 2nd Year Mathematics By Experienced Home Tutor. Cont: 9849561347.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలక్ష్మి హెల్త్ & హోంకేర్ సర్వీస్, వృద్ధులకు మంచానున్న వారికి ఆయా/ అటెండర్ల సేవలు మీ ఇంటివద్ద/ మా హోంలో (పార్ట్ టైం సర్వీస్) సౌకర్యం కలదు. ✆ 9676313730/ 8520951157

REAL ESTATE

FLAT FOR SALE

హన్మకొండలోని నయీంనగర్ నందుగల తేజస్వి స్కూల్ ఎదురుగా ఉన్న స్వప్నలోక్ అపార్ట్‌మెంట్‌లోని 1st ఫ్లోర్ నందు గల సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మబడును. సం॥ప్ర: 9989466250.

HOUSE FOR SALE

16 లక్షలకే B.B.నగర్ దగ్గరలో గేటెడ్ కమ్యూనిటిలో 2BHK ఇంట్లో A/C, T.V ఫుల్ ఫర్నీష్డ్, విత్‌బ్యాంక్‌లోన్ మరియు EMI తో ఓపెన్ ప్లాట్స్ కలవు. Ph: 9059959696.

తొర్రూరు, బీరప్పనగర్ నందు 180 గ॥లో 2 ఫ్లోర్ బిల్డింగ్ క్రొత్తది అమ్మకానికి కలదు. W/f, 30ft Road With ఇంటీరియర్స్. Ph: 9177110386.

PLOT FOR SALE

ఎర్రగట్టుగుట్ట - అంబాలరోడ్: విజ్ఞాన్ స్కూల్‌కి 1/2 కి.మీ॥ దూరంలో 53X60 = 350 చ॥గ॥ E/F 33 Ft రోడ్ మరియు North 30 Ft రోడ్ గల రెండు LRS కట్టిన ప్లాట్లు అమ్మబడును. ధర: 3600/- చ॥గ॥. Cont: 9063299990, 8919700328.

పెండెం ఇన్‌ఫ్రా డెవలపర్స్, జీ॥ యాదాద్రి, ఆలేరులో రూ.60 వేలకే 100 గ॥ ప్లాట్ స్పాట్ రిజిస్ట్రేషన్‌తో, మిగితావి 31 నెలసరి వాయిదాలలో, సంప్ర॥ 9618372299, 9848096708.

వరంగల్ స్టేషన్ ఘన్‌పూర్ పామ్‌ప్లాట్ per yds 600 1210 Yds 10 గుంటలు చొప్పున రిజిస్ట్రేషన్ ప్లాటిషన్ హైవే నుండి 2Kmts. ✆ 9912837272

WGL దేశాయిపేట్ రెండవ బొడ్రాయి దగ్గర 220 చ॥గ॥ E/F, అయ్యప్పగుడి దగ్గరలో N/E ఫేసింగ్ 330 చ॥గ॥ 60 'ft' రోడ్‌కి ప్లాట్స్ గలవు. 9849091107, 9490606947.

TO-LET

COMMERCIAL

HNK రాంనగర్ శ్రీనివాస హార్ట్ హాస్పిటల్ దగ్గర 2 ఫ్లోర్స్ 10 రూమ్స్ Hospitals/ Chitfunds/ Tutorials కు కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9010527565.

SITUATIONS VACANT

Wanted Catering Boys in hyd 5 Star Hotels & Helpers, Security Guards sal: 12-16,000/- room +food + dress free ✆ 9248470647/ 8885200700.

WGL, HNK లోకల్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, పెట్రోల్ పంప్‌లో ఫిల్లర్స్ P/F, 8,000 to 15,000/-. # 7075082144.

హోటల్ నందు **టిఫిన్‌మాస్టర్,** సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9177822472, 8886688442, 45.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపనీలో పనిచేయుటకు ఏరియాల వారిగా Agents కావలెను. (Salary 10,000 to 25,000) Cell: 8317680173.

wanted trained & experi-enced P.E.T. & Telugu Teacher for I to VII Classes. Intrested Candidates can Contact: 9440150436.

మిత్ర లాడ్జ్ & రెసిడెన్సీలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన రూం (హౌజ్ క్లీనింగ్) బాయ్స్ కావలెను. సంప్రదించండి. 9700094562, 0870-2977412.

WGLలో ప్రముఖ ఆసుపత్రి ఫార్మసీలో కంప్యూటర్ ఆపరేటర్స్ & హెల్పర్స్‌గా పనిచేయుటకు అనుభవంగల అభ్యర్థులు కావలెను. 9491326286 & 9000363463.

S.K.V.R. కంపెనీలో పనిచేయుటకు B.Sc (కెమిస్ట్రీ), ITI ఆల్ ట్రేడ్స్, హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూపర్‌వైజర్, లేడి టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/- - 17,000/- PM డైరెక్ట్ సంప్ర॥ ✆ 9705549598/ 9553632447.

Wanted Ladies Tailors, Stiching, Cutting Lady Master for our Shaheda Dzyne Ladies Tailor, Raipura, Hnk. Cell: 9652771511.

ప్రముఖ జిమ్ సెంటర్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన జిమ్ ట్రైనర్స్, అసిస్టెంట్స్ మరియు డాన్స్ మాస్టార్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్రదించండి. సెల్: 9440713300.

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భో ॥ ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్. ✆ 9121910923.

రోజరి పాఠశాల గొల్లపల్లి పెట్రోల్ పంపు KUC రోడ్డులో పనిచేయుటకు భార్య, భర్తలు జంట కావలెను. వసతి & పిల్లలకు (02) ఉచిత విద్య. జీ: 5 వేలు+ 4 వేలు @ 8886061234, 9885552497.

Wanted immediatly Biology (VI- X EM) & I- X English Teachers to Teach in Rosary School, HNK. Sal: Negotiable. @ 8886061234.

Hydలోని ప్రముఖ లి॥కం॥లకై హెల్పర్స్, ప్యాకర్స్, క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కా॥ జీ: 13-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ సంప్ర: 9515871636

MARKETING / SALES

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట, వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+కమీషన్+ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. Ph: 7799893899

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

కావేరి పుష్కరాలు మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాల గోవా & కర్ణాటకకు AC యాత్ర SEP 4న & రామేశ్వరం 30 క్షే॥త్రాలు AC యాత్ర SEP 15న దసరాకి SEP 26న పూరి 5రో॥ యాత్ర లక్ష్మీ టూర్స్. 98662 46466.

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం,మూకాంబిక 7 రో॥ 7200/-10-9 & 15-9 ★ కాశిమినిటూర్,కాశి,ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 9618933189.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పత్తికి రసం పీల్చే పేనుతో నష్టం



హసన్‌పర్తిలో పత్తిపంటకు ఆశించిన పేను.

వరంగల్ వ్యవసాయం, న్యూస్‌టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పత్తి పంటను రసం పీల్చే పేను ఆశించి నష్ట పరుస్తోంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పేనుకు అనుకూలంగా ఉన్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. నాలుగు రోజులనుంచి వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడీఆర్ డాక్టర్ రఘురాంరెడ్డి, పత్తి విభాగ శాస్త్రవేత్తలు డా.ఎ. సుదర్శనం, డా. రాంప్రసాద్ వరంగల్ అర్బన్, జనగామ, వరంగల్ రూరల్, మహబూబాబాద్ జిల్లాల పరిధిలోని పలు గ్రామాల్లో పత్తి పంటలను పరిశీలించారు. పేను ఉద్ధృతి ఎక్కువ ఉన్న పంట గిడస బారి పోయి ఎదుగుదల క్షీణించినట్లు తెలిపారు. కొమ్మలు, ఆకుల అడుగు భాగాలనుంచి రసాన్ని పీల్చి ఆకులను దోనెలుగా మార్చి మొక్క పెరుగుదలను కుంటుపరుస్తున్నా

గిడిస బారి పోతున్న మొక్కలు

యని ఏడీఆర్ రఘురాంరెడ్డి తెలిపారు. పేను తేనె వంటి జిగురు పదార్థాన్ని విసర్జించడం వలన మొక్కల ఆకులపై, కాండంపై నల్లని బూజు ఏర్పడి కిరణజన్య సంయోగ క్రియ తగ్గుతుందని తెలిపారు. పేను నివారణకు 45 రోజుల లోపు పత్తి పంటలో కాండానికి మందుపూత పూసి నివారించాలని సూచించారు. ఇందుకు మోనోక్రోటోఫాస్ మందును 1:4 నిష్పత్తిలో నీరులో కలిపి కాండంపై బొట్టుపెట్టే విధంగా బ్రష్‌తో పూయాలని సూచించారు. 45 రోజుల వయసు దాటిన పత్తి పంటలో పేను ఆశిస్తే ఫిప్రొనిల్ మందును 2 మిల్లీలీటర్లు, లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు, లేదా థయోమిథాక్సమ్ 0.2 గ్రాముల మందును లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.

శిక్షణ ద్వారా నైపుణ్యం మెరుగు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: నిరంతర శిక్షణ ద్వారానే వృత్తి నైపుణ్యం మెరుగవుతుందని వరంగల్ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. రాష్ట్రస్థాయి పోలీసులకు నిర్వహించి ఆత్మరక్షణలో మెలకువలలో శిక్షణ పొంది ప్రతిభ కనబర్చిన కమిషనరేట్ ఏఆర్ విభాగం పోలీసులను ఆదివారం కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మరక్షణలో మెలకువలకు వరంగల్ పోలీసు కమిషనరేట్ నుంచి ఆర్ఎస్సై శ్రీధర్, కానిస్టేబుల్స్ రాజేందర్, దయాకర్, వరణ్, సుధాకర్‌రెడ్డి, దినేష్, వేణు వెళ్లారు. వీరు వికారాబాద్ జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో రెండు నెలల పాటు వివిధ అంశాలలో శిక్షణను తీసుకున్నారు. శిక్షణ అనంతరం ఏర్పాటు చేసిన పోటీలలో వీరు ద్వితీయ బహుమతి సాధించారు. ఈశిక్షణ ద్వారా పోలీసులు ఎలాంటి ఆయుదాలు లేకుండా శత్రువులతో పోరాటం చేయవచ్చన్నారు. ఇజ్రాయిల్ దేశ సైన్యానికి ఇదే తరహాలో శిక్షణ ఇస్తున్నారన్నారు. ఆదే విధంగా తెలంగాణ పోలీసులకు కూడా శిక్షణ ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో డీసీపీలు వేణుగోపాల్‌రావు, వెంకన్న, ఇస్మాయిల్, ఏసీపీ విద్యాసాగర్, సదానందం, ఆర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్సై శ్రీధర్ బృందాన్ని అభినందిస్తున్న సుధీర్‌బాబు

పేద ప్రతిభను గుర్తిస్తున్న నాదం



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

కాజీపేట న్యూస్‌టుడే: పేద విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో నాదం చేస్తున్న కృషి గొప్పదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఛైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఫాతిమానగర్‌లోని పాస్టోరల్ కేంద్రంలో నాదం ఐదో వార్షికోత్సవ సభ ఘనంగా ప్రారంభమైంది. నాదం వ్యవస్థాపకులు పగిడిపాటి దేవయ్య, రుద్రమ దేవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐదు సంవత్సరాలుగా నాదం ఎంతో మంది పేద ప్రతిభగల విద్యార్థులను గుర్తించి వారి ప్రతిభకు సాన పట్టిందని వారు ఇప్పుడు గొప్ప పదవుల్లో ఉన్నారని ప్రవీణ్ అన్నారు. నాదం స్ఫూర్తితోనే తెలంగాణ ప్రభుత్వం రూ. 50 కోట్లతో గురుకులాల వ్యవస్థను తీసుకొచ్చి పేద విద్యార్థుల కోసం గొప్ప విద్యా సంస్థలను నెలకొల్పుతుందని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న వరంగల్ ఎన్ఐటీ డైరెక్టర్ జీఆర్‌సీ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యారులు ఆధునికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఇందులో అమెరికా నాదం పీజా , డాక్టర్ పూర్ణ దిగ్గసాని, సారంగపాణి పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా తీజ్ ఉత్సవాలు

స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

భూపాలపల్లి, న్యూస్‌టుడే: గొప్ప సంస్కృతి సంప్రదాయలు కల్గిన తెలంగాణ రాష్ట్రంలో బంజారా సోదరిమణులు శ్రావణమాసంలో ఎంతో నియమ నిష్టలతో తీజ్ ఉత్సవాలను నిర్వహించుకుంటారని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో ఆదివారం సాయంత్రం సేవాలాల్ సేనా తీజ్ ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెళ్లికాని గిరిజన యువతులు తొమ్మిది రోజుల పాటు వెదురు బుట్టలో గోధుమ గింజలు వేసి, అవీ పచ్చగా మొక్కలు పెరిగే వరకు వాటికి నీటిని అందిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన మహిళలు, యువతులు నృత్యాలు చేసుకుంటూ నిమజ్జనం చేశారు. సేవాలాల్ సేనా ఉత్సవ కమిటీ నాయకులతో స్పీకర్ కూడా నృత్యాలు చేశారు. ార్యక్రమంలో భూపాలపల్లి నగర పంచాయతీ ఛైర్ పర్సన్ సంపూర్ణ, వైస్ ఛైర్మన్ గణపతి, జడ్పీటీసీ సభ్యురాలు మీరాబాయి, మహిళా ఆర్గనైజర్ భారతమ్మ, సేవాలాల్ సేనా ఉత్సవ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



గోధుమ బుట్టలతో స్పీకర్ మధుసూదనాచారి

దమ్ముచక్రాలతో రోడ్లు ధ్వంసం..!

☛ వృథా అవుతున్న రూ.కోట్ల నిధులు

☛ అనతికాలంలోనే భారీ గుంతలు.. పట్టించుకోని అధికారులు



ఎదుళ్లపల్లిలో కేజ్‌వీల్స్‌తో రోడ్డుపై వెళుతున్న ట్రాక్టర్

కొత్తగూడ, న్యూస్‌టుడే: లక్షలు వెచ్చించిన తారురోడ్లపై దమ్ముచక్రాలతో(కేజ్‌వీల్స్) ట్రాక్టర్ల ప్రయాణం నిషేధం ఉన్నప్పటికీ ట్రాక్టర్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దమ్ముచక్రాలతో తారురోడ్లపై వెళుతుండటంతో రోడ్డు నుంచి తారు ఊడిపోతూ గుంతలు ఏర్పడుతున్నాయి. వర్షాకాలంలో తారు తడిసి మెత్తగా ఉండటంతో దమ్ము చక్రాల కారణంగా సులువుగా రోడ్డు నుంచి తారు ఊడిపోతోంది. అక్కడ ఏర్పడిన గుంతతో వర్షపు నీరు నిలిచి రోడ్డు దెబ్బతింటోంది. ఇలా గుంతలు పెద్దవిగా ఏర్పడి ప్రయాణానికి ఆటంకంగా మారుతున్నాయి. దమ్ము చక్రాలతో తారురోడ్డుపై ప్రయాణించే ట్రాక్టర్‌ను సీజ్‌చేసి కేసులు నమోదు చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో పలు మండలాల్లో రోడ్లు ధ్వంసమయ్యాయి. జిల్లాలో ఎక్కడా అధికారులు కేసునమోదు చేయలేదు.

అధికారులు తనిఖీ చేయకపోవడంతో...

పోలీసులు, రెవెన్యూ, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ అధికారులు రోడ్లను కాపాడుకొనేందుకు నిరంతరం తనిఖీలు చేయాలి. నిబంధనలు అతిక్రమించి తారు రోడ్లపై నుంచి దమ్ముచక్రాలతో ట్రాక్టర్లు వెళుతుండటంతో భారీగా నష్టం వాటిల్లుతోంది. ఎన్నో ఏళ్ల నుంచి గుంతల రోడ్లతో అవస్థలు పడుతున్న గ్రామాల్లోని ప్రజలకు గడిచిన వేసవిలో ప్రభుత్వం తారు రోడ్లు నిర్మించింది. నిర్మించిన కొద్దిరోజులకే మళ్లీ తారు రోడ్లకు గుంతలు ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. కొత్తగూడ మండలంలోని ఓటాయి, పొగుళ్లపల్లి, ఎంచగూడెం, సరసనపల్లి, వేలుబెల్లి, తాటివారివేంపల్లి, గుండంపల్లి, తిమ్మాపురం, ఎదుళ్లపల్లి, ముస్మీ, లడాయిగడ్డ, కార్లాయి గ్రామాల తారురోడ్లపై కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు ప్రయాణిస్తున్నాయి. కేజ్‌వీల్స్‌కు ఇనుప పట్టీలు బిగించుకొని తారురోడ్డు అంచు భాగాన ప్రయాణించాలని నిబంధనలున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. లేదంటే పొలాల వద్దనే దమ్ము చక్రాలను బిగించుకొని పనులు పూర్తికాగానే మళ్లీ విప్పి టైర్లను బిగించుకొని ఇళ్లకు రావాలి. ఐతే గ్రామాల్లో ఎక్కడా అధికారులు తనిఖీలు చేయకపోవడంతో ఇటీవల వేసిన రోడ్లు ధ్వంసమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టిసారించి రోడ్లను కాపాడాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.



వేలుబెల్లిలో కేజ్‌వీల్స్‌తో తారురోడ్డుపై ట్రాక్టర్లు వెళ్లడంతో ధ్వంసమైన రోడ్డు

ట్రాక్టర్ల యజమానులపై చర్యలు తీసుకుంటాం

– సతీష్, ఎస్ఐ, కొత్తగూడ

రోడ్లపై దమ్ము చక్రాలతో తిరిగే ట్రాక్టర్లపై కేసులు నమోదు చేస్తాం. యువజన సంఘాల సభ్యులు, ప్రజలు తమకు సమాచారం ఇవ్వాలి. ట్రాక్టర్ యజమానులు దమ్ముచక్రాలతో రోడ్లపై వెళ్లకుండా చూసుకోవాలి. ఫిర్యాదు వచ్చినా, రాకున్నా ఆయా గ్రామాల్లో రోడ్లు దెబ్బతింటే ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకుంటాం.

నిబంధనలివి...

- దమ్ముచక్రాలతో రోడ్లపై ట్రాక్టర్ వెళ్లడం చట్టరీత్యా నేరం. ఇందుకు ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌పై కేసునమోదు చేయడంతో పాటు ట్రాక్టర్ సీజ్ చేస్తారు. రోడ్డు ధ్వంసానికి నష్టపరిహారం భారీగా చెల్లించాలి.
- దమ్ము చక్రాలను వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లిన తరువాతనే బిగించుకోవాలి. ఒకవేళ పక్క పొలానికి వెళ్లాలంటే తారురోడ్డుపై వెళ్లాల్సి ఉంటే దమ్ముచక్రాలకు పట్టీలను బిగించుకొని వెళ్లాలి. దమ్ముకోసం పొలం వద్దకు వెళ్లగానే వాటిని విప్పి దమ్ము చేసుకోవాలి.
- పొలాల్లో దమ్ముకోసం వెళ్లిన ట్రాక్టర్లను రాత్రి సమయంలో పొలాల వద్దనే ఉంచాలి. తిరిగి ఇళ్లకు తీసుకురావద్దు.
- వ్యవసాయ పొలాలను దమ్ముచక్రాలతో కాకుండా రోటోవేటర్లతో కూడా పొలాలను దమ్ము చేసుకునే అవకాశముంది. దీంతో రోడ్లపై ప్రయాణిస్తున్నప్పుడు ఎలాంటి నష్టం వాటిల్లదు. రోటోవేటర్‌తో దమ్మును ప్రోత్సహించేందుకు అధికారులు ట్రాక్టర్ యజమానులకు అవగాహన కల్పించాలి.
- దమ్ముచక్రాలతో తిరుగుతున్న ట్రాక్టర్లను సీజ్‌చేసి పోలీసులకు అప్పగించేలా స్థానిక తహసీల్దార్ తగు చర్యలు తీసుకోవాలి.

నర్సరీల్లోనే మిరప నారు కొనుగోలు చేయాలి



నర్సరీలో మిరప నారును పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి సూర్యనారాయణ

బయ్యారం, న్యూస్‌టుడే: ప్రభుత్వ అనుమతి ద్వారా నిర్వహిస్తున్న నర్సరీల్లో రైతులు మిరపనారు కొనుగోలుచేసి నాటుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి సూర్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని గంధంపల్లిలో కోట మైసమ్మతల్లి నర్సరీని ఆయన ఆదివారం పరిశీలించారు. నారుపెంపకం తీరును నర్సరీ రైతును అడిగి తెలుసుకున్నారు. ఏరకాల విత్తనాలను నాటారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది రైతులు నకిలీ మిరపనారుతో తీవ్రంగా నష్టపోయారని, ఈసారి రైతులు అలాంటి నష్టానికి గురికాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన నర్సరీల ద్వారానే మిరపనారు పెంచాలనే నిబంధనతో అడ్డగోలుగా నిర్వహించే నర్సరీలను నియంత్రించడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతితో నిర్వహించే నర్సరీల్లో నాటిన విత్తనాలను పూర్తిగా పరిశీలించి సాగుచేయడం జరిగిందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఆరు నర్సరీలను ఏర్పాటుచేసి మొక్కలను పెంచుతున్నట్లు పేర్కొన్నారు.

ప్రజల సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న ధర్మారావు

చిన్ననాగారం(నెల్లికుదురు), న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెరాస అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హన్మకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. మండలంలోని చిన్ననాగారానికి చెందిన భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు గాయపు జయపాల్‌రెడ్డి తల్లి నర్సమ్మ ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబాన్ని ఆదివారం ఆయన సందర్శించి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనాధికారుల, కార్యాలయాల నిర్మాణాల్లో ప్రజలను ఆందోళనకు గురిచేయడమే అధికారులు పనిగా పెట్టుకున్నారన్నారు. జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయం తేవడంలో, కేంద్రం ఇచ్చిన నిధులతో అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. తెరాస మంత్రులు ప్రజలకు మేలు చేయడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య, జి.రాంబాబు, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు నేతాజీ, శ్యాంసుందర్, బాలునాయక్, రవి, వెంకన్న తదితరులు ఉన్నారు.



అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు బారులు తీరిన మహిళలు

ఘనంగా బోనాల పండుగ

మహబూబాబాద్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో ఆదివారం వేర్వేరు ప్రాంతాల్లో బోనాల పండుగను పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పాత బజార్‌లోని శిఖార్‌ఖానగడ్డ, కొత్త బజార్‌లో అంబేడ్కర్ కూడలి వద్ద ఉన్న ముత్యాలమ్మ ఆలయాల్లో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించేందుకు బారులు తీరారు. ఉదయం ఏడు గంటల నుంచే ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. అమ్మవారిని సంప్రదాయంగా అలంకరించారు. శివారు కాలనీల నుంచి మహిళలు వర్షంలో సైతం అధిక సంఖ్యలో తరలివచ్చారు. పసుపు, కుంకుమలతో పాటు చీరలు, ఆభరణాలు చెల్లించి అమ్మవారిని మొక్కుకున్నారు. ఆలయాల వద్ద ఎలాంటి సంఘటనలు జరుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న సమ్మక్క

సీతానాగారం(గూడూరు), న్యూస్‌టుడే: సీతానాగారంలో ఆదివాసీ భూములను అక్రమంగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసుకున్న గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని మన్యసీమ పరిరక్షణ సమితి(డోలుదెబ్బ) మన్యం జిల్లా అధ్యక్షురాలు పొనక సమ్మక్క డిమాండ్ చేశారు. మన్యసీమ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం సీతానాగారంను సందర్శించి భూమి కోల్పోయిన బుచ్చయ్యతో మాట్లాడారు. అనంతరం సమ్మక్క మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల్లో తప్పుగా నమోదైన పేర్లను సరిచేయాలన్నారు. కార్యక్రమంలో మేడ బుచ్చిరాములు, భూక్యసుభద్ర, లక్ష్మి, వాసం లక్ష్మీ, సమ్మక్క, అనసూర్య, విజయ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయానికి సొంత భవనం నిర్మించాలి

మహబూబాబాద్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కేంద్రీయ విద్యాలయానికి సొంత భవనం నిర్మించి విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించాలని కేంద్రీయ విద్యాలయం పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు కోరారు. ఆదివారం మహబూబాబాద్‌లో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు. ఆ సమస్యల పరిష్కారానికి గతంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఫలితం లేదని మరోసారి జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యలను వివరించాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో కమిటీ సభ్యులు వి.వేణుగోపాల్, సీహెచ్.శ్రీనివాస్, డి.వెంకన్న, రవి, ఎం.బాల్యా, మంజ్యాజీనాయక్, రమేశ్ పాల్గొన్నారు.

ఊరూరా తీజ్ సంబరాలు

పర్వతగిరి(మహబూబాబాద్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఊరూరా గిరిజనులు ఘనంగా తీజ్ సంబురాలు ఘనంగా జరిపారు. గిరిజనులు ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, వస్త్రధారణ, ఆటపాటలతో అలరించారు. పర్వతగిరి శివారు సోమ్లాతండాలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి రామచంద్రునాయక్, మహబూబాబాద్ పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ భూక్య ఉమా, తెరాస ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, తెదేపా జిల్లా కార్యదర్శి సునీతలు పాల్గొన్నారు. మండలంలోని రెడ్యాల, శనగపురం, ఈదులపూసపల్లి శివారు తండాలలో సాయంత్రం నిర్వహించిన తీజ్ సంబురాల్లో గిరిజనులు పెద్దఎత్తున తరలివచ్చారు.



తీజ్ ఉత్సవంలో పాల్గొన్న గిరిజనులు



ఉషోదయం

సౌర దీపాల తయారీలో రాణిస్తున్న దివ్యాంగులు

దివ్యాంగులమని వారెన్నడూ కుంగిపోలేదు...ఆత్మస్థైర్యం.. సంకల్ప బలం ముందుకు నడిచేలా చేసింది. వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని భావించి కలెక్టర్ ఇచ్చిన పోత్సాహం వారికి వరమైంది. ఇంకేం.. తాము ఎవరికి తీసిపోమని సాధించి చూపుతున్నారు. ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేస్తున్నారు. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన 'ఉషోదయ' దివ్యాంగుల సొసైటీ సభ్యులు సౌర దీపాల తయారీ ద్వారా పలువురికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నారు.

–న్యూస్‌టుడే, జనగామ టౌన్

కలెక్టర్ ఆలోచనే బీజం

మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ పరిధిలో జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ఉషోదయ దివ్యాంగుల సొసైటీ సభ్యులు ఉన్నారు. జనగామ.. జిల్లా కేంద్రంగా ఏర్పాటయ్యాక ఈ సొసైటీకి చెందిన 14 మంది సభ్యులు పలుమార్లు ప్రజావాణిలో కలెక్టర్ శ్రీదేవసేనను కలిసి తమకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు సాయపడాలని కోరారు. వారి పట్టుదలను చూసిన కలెక్టర్ వారికి ఏదైనా చేయాలనే ఆలోచన చేశారు. అప్పుడు దివ్యాంగులే సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఓ సంస్థ అక్కడి దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి సౌర దీపాల తయారు చేయిస్తున్న విషయాన్ని తెలియజేశారు. వెంటనే కలెక్టర్ అక్కడి అధికారులతో మాట్లాడి స్థానికంగా సైర దీపాల తయారీపై శిక్షణ ఏర్పాటు చేయించారు. సొసైటీ సభ్యులు కోసం కలెక్టర్ తన నిధుల నుంచి రూ.7.25 లక్షలను మంజూరు చేసి డీడబ్ల్యూవో శాఖలో జమ చేశారు.

ఉచిత శిక్షణతో సొంతంగా..

స్థానిక డీడబ్ల్యూవో కార్యాలయంలోని ఓ విశాలమైన గదిని వారి కోసం ప్రత్యేకంగా కేటాయించారు. హైదరాబాద్ చర్లపల్లిలో ఉన్న థ్రైవ్ సంస్థ సోలార్ దీపాల కోసం అవసరమయ్యే శిక్షణ, ముడిసరకు పంపిణీ చేసేందుకు ముందుకొచ్చింది. నెల పాటు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన దివ్యాంగులు, ప్రస్తుతం సొంతంగా దీపాలను తయారు చేస్తున్నారు. జూన్ నుంచి ఆగస్టు వరకు థ్రైవ్ సంస్థ ఆధ్వర్యంలో రూ.3 వేలు ఒకొక్కరికి అందజేస్తామని, సెప్టెంబర్ నుంచి దివ్యాంగులు ముడి సరకును కొనుగోలు చేసుకుని, సౌర దీపాలు తయారీ చేసి, మార్కెటింగ్ చేసుకోవాలని సూచించారు. అయితే ఈ నెల నుంచే సొసైటీ సభ్యులు సొంతంగా సౌర దీపాలు తయారు చేయడంతో పాటు వరంగల్ అర్బన్, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల పరిధిలోని విక్రయాలు ప్రారంభించారు. దీపాలకు ఏడాది పాటు గ్యారెటీ ఇస్తూ, తక్కువ ధరకే అమ్ముతున్నారు. గరిష్ఠంగా రూ.1,800, కనిష్ఠంగా రూ300 ఉన్న వివిధ రకాల మోడళ్లలో తయారు చేస్తున్నారు. కొన్ని మోడళ్లలో చరవాణిని ఛార్జింగ్ చేసుకునే సదుపాయం సైతం ఉంది. తొలి విడతగా జిల్లాలో 20 వేల విలువ చేసే దీపాలను విక్రయించినట్లు సొసైటీ సభ్యులు తెలిపారు.



సౌర దీపాలను తయారు చేస్తున్న దివ్యాంగులు

పరిశ్రమ ఏర్పాటు చేస్తే..

జిల్లా కేంద్రంలో సౌర దీపాల తయారీ పరిశ్రమను నెలకొల్పి తమకు అప్పగించాలని ఉషోదయ సొసైటీ దివ్యాంగులు కోరుతున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, ఈ దిశగా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఆలోచన చేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేస్తున్న సౌర దీపాల కంట్రాక్టును తమకు అప్పగిస్తే.. తాము తయారు చేసి దీపాలను పంపిణీ చేస్తామంటున్నారు. ఆరు నెలల తర్వాత జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన దివ్యాంగులకు తామే శిక్షణనిస్తామని సొసైటీ సభ్యులు చెబుతున్నారు.

చాలా సంతోషంగా ఉంది

–మట్టి కృష్ణ, ఉషోదయ దివ్యాంగుల సొసైటీ ప్రధాన కార్యదర్శి



డీడబ్ల్యూవో కార్యాలయంలో సౌర దీపాల తయారీ మాకు ఆనందంగా ఉంది. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్నాం. ప్రస్తుతం మేమే సొంతంగా దీపాలను తయారు చేస్తూ మార్కెటింగ్ చేస్తున్నాం. ఆర్థిక భరోసా కల్గడంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. మా జీవితాల్లో కొత్త వెలుగు వచ్చినట్లుగా భావిస్తున్నాం.

ప్రోత్సాహం మరువలేనిది

–మేకల సమ్మయ్య, ఉపాధ్యక్షుడు; ప్రజ్ఞాపురం స్వరూప, సహాయ కార్యదర్శి





మా జీవితాల్లో మార్పునకు కలెక్టర్ శ్రీదేవసేన అందించిన ప్రోత్సాహం మరవలేనిది. సౌర దీపాల తయారీ శిక్షణ గురించి చెప్పగానే ఆమె స్పందించిన తీరు అభినందనీయం. గతంలో చాలామంది అధికారులు మాటలు చెప్పారు.. కానీ ఆదుకోలేకపోయారు. కలెక్టర్ మాకు దారి చూపారు. రూ.7.25 లక్షలు అందజేసి ముందుకు నడిపిస్తున్నారు. పని చేయడం మాకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఇతరులపై ఆధారపడకుండా మా కాళ్లపై మేమే నిలబడి బతికేలా భరోసా కలిగిస్తుంది.

పేదరికాన్ని జయిస్తూ పతకాలు సాధిస్తూ..



లాస్‌ఏంజెల్స్ క్రీడల్లో జాతీయ జెండాతో...



–న్యూస్‌టుడే, పర్వతగిరి

● జాతీయ, అంతర్జాతీయ అర్చరీ పోటీల్లో రాణిస్తున్న శారద

నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ పట్టుదలతో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో విశేషంగా రాణిస్తూ వేమునూరి శారద పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన వేమునూరి పూలమ్మ, అల్లోరు దంపతుల చిన్న కుమార్తె శారద ప్రాథమిక విద్య నుంచే ఆర్చరీలో పట్టు సాధించింది. ఓ పక్క ఢిల్లీలో ఐటీబీపీలో ఉద్యోగం చేస్తూనే అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తున్నారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధించిన శారద.. ఆగస్టు 7న అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లో ప్రారంభమైన అంతర్జాతీయ పోలీస్ ఆర్చరీ పోటీల్లో ఒక బంగారు పతకం, ఒక కాంస్య పతకం సాధించింది. ఈ నేపథ్యంలో శారద క్రీడా ప్రస్థానంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

సోదరుడు సైతం..

నిరుపేద కుటుంబానికి చెందిన పూలమ్మ, అల్లోరు దంపతులకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి. పెద్దమ్మాయి వివాహం కాగా కుమారుడు రాజు ఆర్చరీలో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించి ప్రస్తుతం సైన్యంలో ఉద్యోగం చేస్తున్నారు. అన్నా, చెల్లెలు కల్లెడ ఆర్డీఎఫ్ పాఠశాలలో కఠోర శిక్షణతో అంచలంచెలుగా ఎదిగారు. శారద విశేషంగా రాణిస్తూ టాటా స్టీల్ సంస్థ స్పాన్సర్‌షిప్ సాధించారు. టాటా సంస్థ ఆర్థిక సాయంతో ఐదు సంవత్సరాల పాటు మెరుగైన శిక్షణ పొందుతూ పలు పోటీల్లో పతకాలు సాధించారు. 2013లో క్రీడా కోటాలో ఐటీబీపీ(ఇండో టిబెటిన్ బోర్డర్ ఫోర్సు)లో ఉద్యోగం సాధించింది. నాటి నుంచి నేటి వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు పోటీల్లో పాల్గొంటూ ప్రతిభ చాటుతుంది.



లాస్‌ఏంజెల్స్ క్రీడల్లో సాధించిన స్వర్ణ, కాంస్య పతకాలు



శారద సాధించిన ప్రశంసాపత్రాలు, పతకాలు

ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యం: శారద

ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో అన్ని రకాల పతకాలు సాధించా. 2020లో నిర్వహించే ఒలింపిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నా. ఇందుకోసం కఠోర సాధన చేస్తున్నా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకొస్తా.

జాతీయ స్థాయిలో ఇలా..

2008లో మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో టీం విభాగంలో బంగారు పతకం ★ 2009లో ఝార్ఖండ్‌లో నిర్వహించిన సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో టీం విభాగంలో బంగారు పతకం ★ 2009లో షిల్లాంగ్‌లో జరిగిన జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం ★ 2014లో ఢిల్లీలో నిర్వహించిన సీనియర్ నేషనల్ చాంపియన్‌షిప్‌లో వెండి పతకం ★ 2015లో కేరళలో నిర్వహించిన జాతీయ పోటీల్లో బంగారు పతకం.

అంతర్జాతీయ స్థాయిలో..

- 2013లో హర్యానాలో జరిగిన అంతర్జాతీయ పోలీస్ క్రీడలో రెండు వెండి, రెండు బంగారు పతకాలు
- 2014లో అస్సాంలో నిర్వహించిన అంతర్జాతీయ పోలీస్ క్రీడలో ఒక రజతం, రెండు బంగారు పతకాలు
- 2015లో నాగలాండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ పోలీస్ క్రీడలో నాలుగు బంగారు పతకాలు, మూడు వెండి పతకాలు
- 2017లో అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ పోలీస్ ఆర్చరీ క్రీడల్లో ఒక బంగారు పతకం, కాంస్య పతకం సాధించింది.

పిల్లల భోజనమా.. కాస్త జాగ్రత్త..!



● బాక్సులు, పాలిథిన్ కవర్లలో తినుబండారాలొద్దు

● ప్లాస్టిక్ లంచ్ బాక్సులతో అనర్థాలు

న్యూస్‌టుడే, ఎన్జీవోస్‌కాలనీ (హన్మకొండ)

ఆరోగ్యమే మహా భాగ్యమన్నది పెద్దల మాట. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. కానీ వారి చేతికిచ్చి పంపుతున్న లంచ్ బాక్సుల విషయంలో పట్టింపు లేనట్లు వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నేడు అధిక సంఖ్యలో చిన్నారులు ప్లాస్టిక్ బాక్సులనే వినియోగిస్తున్నారు. వాటివల్ల పిల్లలు భవిష్యత్తులో అనేక రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్.. ఎంత ఉపయోగమో.. అంతే అనర్థమని చెబుతున్నారు. వాతావరణ మార్పులకు మారే ఈ కాలుష్య కారకం అందమైన లంచ్ బాక్సులు, నీటి సీసాల రూపంలో పాఠశాల విద్యార్థుల దరి చేరుతూ వారి ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితులలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు బలవర్ధకమైన ఆహారం, తాగునీటిపై చూపుతున్న శ్రద్ధ.. లంచ్‌బాక్సులు, తాగునీటి సీసాలపై చూపడం లేదని వైద్యనిపుణులు చెబుతున్నారు. దీంతో రసాయన పదార్థాలు ఆహారంలో కలిసి చిన్నారుల అరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని అంటున్నారు.

తక్కువ ధరల్లో ఆకర్షణీయంగా..

ప్రస్తుతం పాఠశాలల్లో పిల్లలు వినియోగిస్తున్న లంచ్ బాక్సులు, తాగునీటి సీసాలు 95 శాతం ప్లాస్టిక్‌వే ఉంటున్నాయి. స్టీల్, అల్యూమినియం బాక్సుల కంటే అతి తక్కువ ధరకు, వివిధ రంగుల్లో ఆకర్షణీయంగా అందుబాటులో కనిపిస్తుండడంతో వీటినే ఎక్కువగా వినియోగిస్తున్నారు. పిల్లలు పాఠశాలలో మర్చిపోయినా, పారేసినా పరవాలేదనే ఆలోచనతో తల్లిదండ్రులు ఎక్కువగా కొనుగోలుకు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది.



శ్రద్ధ అవసరం

–డాక్టర్ బీవీ.ప్రణవి, వైద్యాధికారి

పిల్లలకు అందజేసే పోషకాహారంపై పెట్టే శ్రద్ధ బాక్సులపై సైతం చూపాలి. సమయం అవుతుందనే తొందరలో ఆహారాన్ని చల్లార్చకుండానే ప్లాస్టిక్ బాక్సుల్లో పెట్టడం సరికాదు. స్టీల్ బాక్సులు, కాపర్ సీసాల వినియోగం మేలు చేస్తుంది. తప్పనిసరి పరిస్థితుల్లో ప్లాస్టిక్ బాక్సులు వాడాల్సి వస్తే, అంతర భాగంలో స్టీల్ కలిగిన వాటిని వినియోగించాలి.

ప్రభావం ఇలా..

☛ ప్లాస్టిక్ బాక్సుల్లో ఆహారం తినడం వల్ల జీర్ణ సంబంధిత వ్యాధులు తలెత్తుతాయి.

☛ ప్లాస్టిక్‌లో ఉండే కొన్ని రసాయనాల వల్ల ఉబకాయం వస్తుందని అనేక పరిశోధనల్లో తేలింది. అభివృద్ధి చెందిన పలు దేశాలు ప్లాస్టిక్ వస్తువుల్లో ఆహార పదార్థాలను భద్రపర్చడం నిషేధించాయి.

☛ బిస్‌ఫినాల్ అనే రసాయనం ప్లాస్టిక్‌లో ఉండటంతో ఇది హార్మోన్లపై ప్రభావాన్ని చూపుతుంది.

☛ వేడి వేడి పదార్థాలను ప్లాస్టిక్ డబ్బాల్లో పెట్టడం వల్ల విషపదార్థాలు విడుదలై శరీరంలోని గ్రంథుల పనితీరుపై ప్రభావం చూపుతాయి.

☛ టాక్సిన్లు(విష పదార్థాలు) సమ్మేళన పదార్థాలతో కలిసి ఉండటంతో ఆరోగ్య సమస్యలతో పాటు కేన్సర్ సోకే ప్రమాదముందని అధ్యయనాలు చెబుతున్నాయి.

☛ హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది.

☛ వీటిని బయట పారేయడం, కాల్చడం ద్వారా విడుదలయ్యే రసాయనాలు గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతాయి.



రాయితీ అందుకో.. దిగుబడి పెంచుకో!

☛ పందిరి సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

☛ లాభాల బాటలో పలువురు రైతులు

న్యూస్‌టుడే, రాయపర్తి

నూతన సాంకేతిక విధానాలను అవగాహన చేసుకొని సాగులో వినియోగిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు. ఇటీవల రైతులు సంప్రదాయ పంటల సాగుతో నష్టాలను చవిచూస్తూ ప్రత్యామ్నాయంగా కూరగాయల సాగు వైపు ఆసక్తి చూపుతున్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడులు వచ్చే పందిరి సాగు విధానంలో బీర, కాకర, పొట్ల, సొర తదితరాలను సాగు చేస్తూ లాభాల బాటలో సాగుతున్నారు. పందిరి సాగు ఏర్పాటుకు ఉద్యానశాఖ అధికారులు సైతం తమవంతు ప్రోత్సాహం అందిస్తుండడంతో సాగు చేసే రైతుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

పందిరి సాగు చేసుకున్న రైతులకు ప్రభుత్వం యాభై శాతం రాయితీ అందజేస్తుంది. ఎకరం భూమిలో పందిరి ఏర్పాటుకు సుమారు రూ.2 లక్షల ఖర్చు అవుతుంది. వరంగల్ ఉమ్మడి జిల్లాలో 2014-15 సంవత్సరంలో ఏడుగురికి, 2015-16 సంవత్సరంలో 27 మందికి, 2016-17 సంవత్సరంలో వరంగల్ గ్రామీణ జిల్లాలో 13 మంది రైతులకు ప్రభుత్వం రాయితీ అందించింది. పందిరి నిర్మాణం వెదురు కర్రల కంటే గ్రానైట్ రాళ్లు, జీఐ తీగలు ఏర్పాటు చేసుకోవడం వల్ల గాలి దుమారం తాకిడిని తట్టుకుని నిలబడుతాయి. సాగులో వచ్చే అనేక సమస్యలకు పరిష్కార మార్గాలను ఎప్పటికప్పుడు గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని పలువురు రైతులు చెబుతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల రైతులు ఇటీవల పందిరి సాగు విధానంలో అత్యధికంగా బీర సాగు చేపట్టారు. బీరకు ధర ఉండడంతో మంచి లాభాలు పొందుతున్నారు.

ఆదాయ, వ్యయాల ఇలా..

వర్ధన్నపేట ఉద్యాన అధికారి శంకర్ అభిప్రాయం ప్రకారం.. బీర సాగుకు వాతావరణం అనుకూలిస్తే దిగుబడి సుమారు 6 నుంచి 10 టన్నుల వరకు వస్తుంది. సాధారణంగా మార్కెట్ డిమాండ్‌ను బట్టి కిలో ధర రూ.10 నుంచి రూ.30 వరకు పలుకుతుంది. కిలోకు రూ.15 పలికినా.. ఆరు టన్నుల దిగుబడి వచ్చినా..రూ.90 వేల ఆదాయం వస్తుంది. పెట్టుబడులు రూ.45 వేలు పోగా, రూ.45 వేలు మిగులుతుంది. ఫిబ్రవరి దాటితే మార్కెట్‌లో కిలో రూ.30 నుంచి 50 వరకు చేరుకుంటున్నాయి. దీంతో అదనపు ఆదాయాన్ని గడించే అవకాశం ఉంది. పందిరి సాగు చేపట్టిన రైతులు ఎక్కువ మొత్తంలో దిగుబడులు సాధిస్తూ లాభాల బాటలో సాగుతున్నారు. డ్రిప్ ద్వారా నీరు, ఎరువులు అందిస్తే దిగుబడి మరికొంత పెరిగే అవకాశముంది. మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని కూరగాయల సాగు చేపట్టాలి.

రూ.65 వేల ఆదాయం: సరికొండ కృష్ణారెడ్డి, రాగన్నగూడెం



గతంలో నేలపై కూరగాయలు పండించే వాళ్లం. అలా చేస్తే కూలీల అవసరం ఎక్కువయ్యేది. వర్షాలు పడితే పంట కోత దశలో మట్టి కారణంగా వృథా ఎక్కువయ్యేది. పందిరి సాగు వల్ల పనులు సులభంగా అవుతున్నాయి. కాయ నాణ్యతతో ఉంటుండడంతో మంచి ధర వస్తుంది. కాయలు తెంపడానికి కూలీలు సైతం తక్కువగా అవసరమవుతున్నారు. ప్రభుత్వం రాయితీ అందించడంతో రెండేళ్లుగా పందిరి సాగు చేపడుతున్నా. ఈ సీజన్‌లో ఇప్పటికే ఐదు సార్లు బీర కాయలు కోశాం. ఎకరంలో రూ.65 వేల ఆదాయం వచ్చింది. మరో ఐదు సార్లు కాత వచ్చే అవకాశం ఉంది.

రెండేళ్లుగా..: చెవ్వు కాశీనాథం, గట్టికల్లు



నాకున్న ఐదెకరాలలో ఎకరం భూమిని కూరగాయాల సాగుకు కేటాయించా. శాశ్వత పందిరి ఏర్పాటు చేసుకున్నా. తీగజాతి కూరగాయల సాగుతో అధిక దిగుబడులు వస్తున్నాయి. త్వరగా అమ్ముడుపోవడంతో పాటు అధిక ధర లభిస్తుంది. రెండేళ్లుగా బీర సాగు చేస్తున్నా. ఇంకో ఎకరంలో పందిరి వేయాలని నిర్ణయించా. ప్రభుత్వం రాయితీ అందజేయడం ప్రయోజనకరంగా మారింది. కూలీల కొరతను సైతం పందిరి విధానంతో అధిగమించవచ్చు. అన్ని విధాలా లాభదాయకంగా ఉంది.

డబ్బాలోనైనా.. దుబ్బుగా ఎదుగుతా..!



హరితహారంలో మొక్కలు నాటాలంటే నేల(భూమి)పై గుంత తీసి నర్సరీలో ఎర్ర(పోషకాల)మట్టితో పెంచిన వాటిని జాగ్రత్తగా తెచ్చి గుంతలో నాటి పాదులో మట్టి వేసి కాళ్లతో గట్టిగా తొక్కి నీళ్లుపోస్తారు. అవేమి లేకుండానే ట్రాక్టర్ ట్రాలీ(డబ్బా)లో రెండు మొక్కలు ఏపుగా పెరగడం విశేషం. నర్సంపేట డిపో ఆవరణలో వృథాగా పడి ఉన్న ట్రాక్టర్ ట్రాలీలో పాదు లేకుండా డబ్బాలో ఉన్న మట్టిలో మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి.

–న్యూస్‌టుడే, నర్సంపేట

క్రైం కార్నర్

రైల్లోంచి జారి పడి ఒకరి మృతి

డోర్నకల్, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు రైల్లోంచి జారి పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. డోర్నకల్ జంక్షన్-మహబూబాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య రాంపురం వద్ద శనివారం రాత్రి చోటుచేసుకున్న ఈ సంఘటన ఆదివారం వెలుగు చూసింది. డోర్నకల్ ప్రభుత్వ రైల్వే రక్షక భట నిలయం అధికారి ఉపేందర్ తెలిపిన వివరాలు ప్రకారం.. మృతుడి వయసు 25 ఏళ్లు ఉంటుంది. రాత్రి పూట ఏదో రైల్లో ప్రయాణిస్తూ జారి పడి ఉంటాడని అనుమానిస్తున్నారు. మృతుడు ఎవరైంది తెలియరాలేదు. మెడలో ఒక రుద్రాక్ష కాయ, తాయెత్తు ధరించి ఉన్నాడు. నిండు చేతుల చొక్కా, నీలం రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. ఎగువ రైలు మార్గంలో ఈ ప్రమాదం జరిగింది. జేబులో సగం తిన్న బిస్కెట్టు ప్యాకెట్టు తప్పితే ఇతర ఆధారాలేమీ లభించలేదు. ప్రభుత్వ రైల్వే రక్షక భట నిలయం ప్రధాన భటుడు వెంకటరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. మృతదేహాన్ని మహబూబాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచినట్లు తెలిపారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

ఇద్దరి అరెస్టు

చిల్కోడు(డోర్నకల్), న్యూస్‌టుడే: మండలంలోని రెండు గ్రామాల్లో రక్షక భటులు ఆదివారం దాడులు జరిపి గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. డోర్నకల్ రక్షణ వలయాధికారి రాజయ్య తెలిపిన వివరాలు ప్రకారం... చిల్కోడులో దేశిని అప్పయ్య అనే వ్యక్తి వద్ద 26 అంబర్ ప్యాకెట్లు దొరికాయి. ఇవి ఎక్కడివని ప్రశ్నిస్తే తాను వీటిని కురవి మండలం సిరోలు గ్రామానికి చెందిన వేశెట్టి వెంకన్న అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. గొల్లచర్లలోని ఓ కిరాణ దుకాణంలో జరిపిన తనిఖీల్లో 23 అంబర్, 23 కలెజా ప్యాకెట్లు దొరకగా దుకాణం యజమాని జంగాల రాజుపై కేసు నమోదు చేశారు. ఈ ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

ఉరేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

నవాబుపేట (చిట్యాల) న్యూస్‌టుడే: మండలంలోని నవాబుపేట శివారు చింతకుంటరామయ్యపల్లికి చెందిన బోగం నర్సయ్య (70) అనే వృద్ధుడు ఐదు రోజులుగా కనిపించకుండా పోయాడు. తాజాగా ఆదివారం సాయంత్రం తన వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకుని కనిపించాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... నర్సయ్య బుధవారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. గ్రామంలో బంధువుల ఇళ్లకు వెళ్లి ఆరా తీసినా ఫలితం లేకపోయింది. ఆదివారం వెతుకుతూ వెలిశాల గుట్టల వద్ద ఉన్న నర్సయ్య పంట పొలం వద్దకు వెళ్లగా అక్కడున్న చెట్టుకొమ్మకు ఉరేసుకుని కుళ్లిపోయి ఉన్న శవం కనిపించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా రెండో ఎస్సై స్వామి సంఘటన స్థలానికి చేరుకొని శవపంచనామా నిర్వహించారు. నర్సయ్యకు వ్యవసాయంలో కొంత అప్పులు పెరిగి గత కొంత కాలంగా మనస్తాపానికి గురై ముభావంగా ఉంటున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధతోనే నర్సయ్య మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.




నర్సయ్య (పాతచిత్రం)

కోతులు, కుక్కలతో ఇబ్బందులు

విద్యార్థితో సహా ఇద్దరికి గాయాలు

నేరడ(కురవి), న్యూస్‌టుడే: విపరీతంగా కుక్కలు, కోతుల సంఖ్య పెరగడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కురవి మండలంలోని నేరడలో ఇటీవల కోతులు, కుక్కల సంఖ్య వేలాదిగా పెరిగింది. దీంతో ఆదివారం ఉదయం బజారులో నిల్చొని ఉన్న ఓ విద్యార్థిపై కుక్కలు దాడి చేయడంతో చేతులు, కాళ్లకు తీవ్రంగా గాయాలై అక్కడికక్కడే పడిపోవడంతో వెంటనే మహబూబాబాద్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. శనివారం రాత్రి అదే గ్రామంలో మరో వ్యక్తిపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఇతన్నీ మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకున్న వారే లేకుండా పోయారని గ్రామస్థులు వాపోతున్నారు..




కుక్కల దాడిలో బాలుడి చేతికి గాయమైన దృశ్యం

నిషా సవారీ! కటకటాల దారి!

న్యూస్‌టుడే, డోర్నకల్

డోర్నకల్ మండలంలో కొన్నాళ్ల కిందట తాగిన మైకంలో లారీ నడుపుతున్న వ్యక్తి ఎదురుగా వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని వెనకాల నుంచి ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. రక్షక భటులు కేసు నమోదు చేశారు. లారీ డ్రైవర్‌కు శిక్ష పడింది. మద్యం మత్తులో వాహనాలు నడిపితే ఎటువంటి దురదృష్టకర ఘటనలు చోటుచేసుకుంటాయో ఈ ఉదంతం తెలుపుతోంది. ఈ కోణంలోనే పోలీసులు ఆలోచించి సమాజ శ్రేయస్సు కోసం మద్యం తాగి వాహనాలు నడపటాన్ని అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. ఇటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయటమే కాదు.. జైలుకు పంపిస్తున్నారు. తాగిన పాపానికి ఊచలు లెక్కపెడుతున్నారు.

గత నెల్లో జిల్లా వ్యాపితంగా 16 మండలాల్లో రక్షక భటులు వివిధ ప్రధాన కూడళ్లలో పలు సార్లు తాగి వాహనాలు నడిపే వారిని పట్టుకునేందుకు తనిఖీలు నిర్వహించారు. శ్వాస పరీక్షలు నిర్వహించి మద్యం తాగిన వారిని అదుపులోకి తీసుకుంటున్నారు. దీంతో ఎక్కడ కుటుంబ, వ్యక్తిగత పరువు పోతుందన్న భయంతో కొందరు దూరంగా ఉంటున్నా.. మరి కొందరు తమ వ్యసనం నుంచి విముక్తులు కాలేకపోతున్నారు. పట్టుబడ్డ వాళ్ల మీద నేరం నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరచగా తాగి బండ్లు నడిపిన వాళ్లు కటకటాలపాలయ్యారు. జిల్లా వ్యాప్తంగా జనవరి నుంచి ఇప్పటిదాకా 492 మందిపై నేరం నమోదైంది. 27 మంది జైలుకెళ్లారు. రెండు రోజులు శిక్ష అనుభవించారు. మద్యం తాగి వాహనం నడిపే వారు ఇప్పటికైనా మేల్కొంటే సమాజానికే కాదు మీ కుటుంబానికి సైతం మేలు జరుగుతుందనేది గుర్తించాలి.



ప్రమాదాల నియంత్రణే ప్రధానం

జాతీయ రహదారుల వెంట మద్యం దుకాణాలు తొలగించాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. సమాజ శ్రేయస్సు దృష్ట్యా ఇచ్చిన ఈ తీర్పును అందరూ స్వాగతిస్తున్నారు. ఇతర ప్రధాన రహదారుల్లోనూ ఇదే విధానం అమలు చేస్తే బాగుంటుందని సమాజ శ్రేయోభిలాషులు అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా యువత మద్యం తాగి ద్విచక్ర వాహనాలు, కార్లతో షికార్లు చేస్తూ ఉన్నారు. జరగరానిదేమైనా జరిగితే తమతోపాటు అమాయకులు ప్రాణాలు హరిస్తున్నారు. ఈ కోవకు చెందిన వారిని నియంత్రించడమే ప్రధాన లక్ష్యంగా రక్షక భటులు జిల్లా వ్యాప్తంగా నెలకు రెండు మూడు సార్లు శ్వాస నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మద్యం తాగి వాహనం నడిపినప్పుడు ప్రమాదం జరిగి ఎవరైనా చనిపోతే ఆ వాహనదారుడిపై హత్య కేసు నమోదవుతుంది. మద్యం తాగి వాహనం నడిపి ఇతరులను ఢీకొట్టి ఆగకుండా తప్పించుకుపోతే తీవ్ర నేరంగా పరిగణిస్తారు. ఇలాంటి కేసుల్లో యావజ్జీవ ఖైదు పడ్డా ఆశ్చర్యం లేదు.

492 మందిపై కేసు..27 మంది జైలుకు

బ్రీత్ ఎనలైజరా మజాకా

వాహన తనిఖీల సమయంలో చోదకులకు రక్షక భటులు బ్రీత్ ఎనలైజర్ అనే పరికరం ద్వారా శ్వాస నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఈ పరికరం చివర ఒక చిన్న సన్నటి గొట్టం (స్ట్రా) ఉంటుంది. వాహన చోదకుడు దీనిలోకి గాలి ఊదాలి. ఇలా చేసినప్పుడు పరికరంలో రీడింగ్ వస్తుంది. ఆ పాయింట్ల ఆధారంగా కేసు నమోదవుతుంది. దీనిని న్యాయమూర్తి పరిశీలించి జరిమాన విధించాలా? లేక జైలుకు పంపాలా? అనే విషయమై తుది నిర్ణయం తీసుకుంటారు. తాగి వాహనం నడుపుతూ బ్రీత్ ఎనలైజర్ పరికరాన్ని తక్కువగా అంచనా వేశారో..ఇక ఇంతే సంగతులు. జైలు ఊచలు లెక్కబెట్టాల్సిందే.

సమాజ శ్రేయస్సు దృష్ట్యానే తనిఖీలు

– ఎ.రాజయ్య, రక్షణ వలయాధికారి, డోర్నకల్

సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకునే శ్వాస నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నాం. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నెలలో రెండు, మూడు సార్లు ఈ తరహా తనిఖీలను చేపడుతున్నాం. 30-69 పాయింట్లు నమోదైతే రూ.2 వేలు జరిమానా, 70-100 పాయింట్లు నమోదైతే 2 రోజులు జైలు శిక్ష, 100కు పైగా పాయింట్లు నమోదైతే 5 రోజుల చొప్పున జైలు శిక్ష పడే అవకాశం ఉంది. బీమా, లైసెన్స్, హెల్మెట్ లేకుండా జరిమానా కట్టే వాళ్లు రెండోసారి కూడా ఈ కారణాలతోనే పట్టుబడితే శిక్ష కఠినంగా ఉంటుంది. మద్యం తాగకుండా అన్ని రకాల ద్రువీకరణలతో వాహనం నడిపితే వాహన చోదకులకు, వారి కుటుంబానికి, ఇతరులకు శ్రేయస్కరం.

రెండిళ్లలో చోరీ

అపహరణకు గురైన నగదు, ఆభరణాలు

కొత్తూరు(కురవి), న్యూస్‌టుడే: మండలంలోని కొత్తూరు సీ గ్రామంలో రెండు గృహాల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. కొత్తూరు సీ గ్రామంలో గురువారం రాత్రి కుమ్మరికుంట్ల నరేష్ ఇంట్లో రూ.15వేల నగదు, బంగారం, చింతల సతీష్ ఇంట్లో రూ.2వేల నగదు చోరీకి గురైంది. ఈ సంఘటనకు సంబంధించి ఇద్దరు అనుమానితులను ఆదివారం అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. దీనిపై సీరోలు ఎస్సై రమేష్ బాబును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా చోరీ చేసినట్లు సమాచారం వచ్చిందని కానీ బాధితులు ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు.

తండ్రి మందలించాడని తనయుడి ఆత్మహత్య

సోమాయకుంట తండా(రఘునాథపల్లి), న్యూస్‌టుడే: తండ్రి మందలించాడన్న బాధతో తనయుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మాదారం శివారు సోమాయకుంట తండాలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. తండాకు చెందిన నూనావత్ రాములు చిన్న కుమారుడు పవన్(18) హైదరాబాద్ మేడిపల్లిలోని కాకతీయ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. పవన్ తరచూ స్వగ్రామానికి వచ్చి ఇంటివద్దనే ఉంటున్నాడు. శనివారం ఉదయం రాములు.. కళాశాలకు ఎందుకు వెళ్లటం లేదంటూ పవన్‌ను మందలించి వ్యవసాయబావి వద్దకు వెళ్లాడు. పవన్ పొలంలో పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి అపస్మారక స్థితిలో పడిపోయాడు. కుటుంబ సభ్యులు అతనికి జనగామలోని ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దంతాలపల్లి, న్యూస్‌టుడే: దంతాలపల్లి- సూర్యాపేట రహదారిపై దంతాలపల్లి శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బూర్గుల నవీన్ అనే యువకుడు సూర్యాపేట వైపు నుంచి దంతాలపల్లికి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తూ అదుపుతప్పి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రున్ని వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తొర్రూరు తరలించారు.

ఇద్దరు బాలికల జాడేది..!

- రెండు కుటుంబాల్లో ఆందోళన...
- ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు

నేరడ(కురవి), న్యూస్‌టుడే: నాలుగు రోజుల క్రితం తీజ్ పండుగ కోసం ఏర్పాటు చేసిన మంచె వద్ద నిద్రించిన ఇద్దరు బాలికల అదృశ్యంతో రెండు కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. కురవి మండలం నేరడ శివారు చీమ్లాతండాలో కనిపించకుండాపోయిన ఆ ఇద్దరు బాలికలది అదృశ్యమా లేక కిడ్నాపా అనేది ప్రశ్నార్థకంగా మారింది. మూడు రోజుల పాటు రెండు కుటుంబాలకు చెందిన వారు ఈ ఇద్దరి కోసం బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. తప్పని పరిస్థితుల్లో శనివారం కురవి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇద్దరి బాలికలతో పాటు మరో ఇద్దరు యువకులు కలిసి కురవి శ్రీవీరభద్రస్వామి ఆలయంలో కొబ్బరి కాయలు కొట్టి ఆ తరువాత రెండు ద్విచక్ర వాహనాలపై వెళ్లారని స్థానికులు చెబుతున్నారు. ఇంట్లో వారి దుస్తులను కూడా సర్దుకుని పోవడంతో ఇంట్లో పనులు చేయలేక కావాలనే తప్పించుకుని పోయారా లేక వీరిని యువకులు కిడ్నాప్ చేసి ఉంటారా అనేది సందేహంగా ఉంది. రెండు కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు పేద వారు కావడంతో ఏమి చేయాలో తెలియక అయోమయంలో పడ్డారు. ఒకే తండాలో ఇద్దరు బాలికలు అదృశ్యం కావడంతో తండాలో కూడా ఆందోళన పరిస్థితి నెలకొంది. సంప్రదాయంగా జరుపుకునే తీజ్ పండుగ రోజు తండావాసులు నిరాశతో ఉన్నారు. వీరిలో ఒక బాలిక రెండేళ్ల క్రితం అదృశ్యమై మూడు రోజుల తరువాత ఇంటికి వచ్చినట్లుగా తెలిసింది. ఈ సంఘటనతో మూడేళ్ల క్రితం మూడుచెక్కలపల్లి ఆశ్రమ పాఠశాల నుంచి విద్యార్థినులు అదృశ్యమై కొన్ని రోజుల తరువాత శవాలుగా దొరికిన సంఘటన గుర్తుకొస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం వెలిబుచ్చుతున్నారు. ఇద్దరి అదృశ్యం మొత్తానికి కురవి పోలీసులకు సవాలుగా మారింది. వారి ఆచూకీ కోసం వరంగల్, ఖమ్మం, సూర్యాపేట జిల్లా కేంద్రాల్లో గాలిస్తున్నారు. ఈ విషయమై కురవి ఎస్సై అశోక్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఇద్దరి కోసం అన్ని విధాలుగా గాలిస్తున్నట్లు చెప్పారు.

నవతరం శాస్త్రవేత్తలకు అవకాశం..!

మానుకోట, న్యూస్‌టుడే

✪ 'ఇన్‌స్పైర్ మనక్' అవార్డుల నమోదుకు ఆహ్వానం
✪ 15న ముగియనున్న గడువు



బాలలను విజ్ఞానశాస్త్ర పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించి వారిని నవతరం శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన ఇన్‌స్పైర్ మనక్ అవార్డులకు సంబంధించి 2017-18 సంవత్సర నమోదు ప్రక్రియ ఈనెల 15తో ముగియనుంది. వాస్తవానికి గడువు జూన్ నెల 30తోనే ముగిసింది. అవార్డులకు నమోదు చేసుకోని పాఠశాలల సౌకర్యార్థం కేంద్ర విజ్ఞాన, సాంకేతిక శాఖ(డీఎస్‌టీ) గడువును ఆగస్టు 15 దాకా పొడిగించింది. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇన్‌స్పైర్ మనక్ అవార్డుల కోసం నమోదు ప్రక్రియను తప్పనిసరిగా 15 లోగా పూర్తి చేయాలని మహబూబాబాద్ డీఈవో నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విజ్ఞానశాస్త్ర పరిశోధనల వైపు ఆకర్షించేలా..

గత 7 సంవత్సరాలుగా కేంద్ర విజ్ఞాన, సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో 'ఇన్‌స్పైర్ మనక్' అవార్డుల పథకాన్ని అమలుచేస్తోంది. ఇప్పటిదాకా నమోదు చేసుకోని పాఠశాలలు గడువును పెంచిన అవకాశాన్ని ఉపయోగించుకొని బాల శాస్త్రవేత్తలుగా తమ పాఠశాలల విద్యార్థులు ఎదిగేందుకు ప్రోత్సహించాల్సిన అవసరముంది. నమోదు నామినేషన్లతో పాటుగా ఆయా ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా సమర్పించాలి.

వివిధ విభాగాల ఆధ్వర్యంలో ..

శాస్త్రీయ ఆలోచనలు, పరిశోధనలు, ఆవిష్కరణల వైపు బాలలను అడుగు వేయిస్తున్న ఇన్‌స్పైర్ పథకానికి మరింత మెరుగులు దిద్దారు. పథకాన్ని కేంద్ర విజ్ఞాన, సాంకేతిక శాఖ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్‌ఐఎఫ్) సంయుక్తంగా మరింత ప్రణాళికాబద్ధంగా నిర్వహించడానికి పూనుకున్నాయి. ఈ పథకాన్ని ఇన్‌స్పైర్ మనక్‌గా మార్చారు. జాతీయ ఆశయాలు, జ్ఞానానికి అనుగుణంగా పది లక్షల మంది బాలల ఆలోచనలను వృద్ధిపరిచే ప్రయత్నమే 'మానక్'. ఈ క్రమంలో నూతన ప్రణాళికపై అవగాహనకు గత సంవత్సర కాలంగా దేశంలో జిల్లా నుంచి జాతీయస్థాయి దాకా ఇన్‌స్పైర్ కార్యక్రమ నిర్వహణ భాగస్వాములకు కార్యశాలలను నిర్వహిస్తున్నారు.

inspire

బాల శాస్త్రవేత్తలుగా ప్రోత్సహించేందుకు..

- విజ్ఞానశాస్త్ర వినూత్న ఆవిష్కరణల అన్వేషణకు ఊతం ఇచ్చే ఆశయంతో 'ఇన్‌స్పైర్' పేరిట కేంద్రం పథకాన్ని ప్రవేశపెట్టింది.
- బాలలను విజ్ఞానశాస్త్ర పరిశోధనల వైపు ఆకర్షించడం. తద్వారా వారిని భావితరపు శాస్త్రవేత్తలుగా తయారుచేయడం.
- 10 నుంచి 15 ఏళ్ల వయసు మధ్యగల విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తోంది. ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు.
- ఏటా దేశవ్యాప్తంగా లక్షకు పైగా విద్యార్థులు ఈ అవార్డును అందుకుంటున్నారు.
- విజ్ఞానశాస్త్ర ప్రాజెక్టులు, ప్రదర్శనల రూపకల్పనకు రూ.ఐదు వేల ఆర్థిక సహాయాన్ని విద్యార్థులకు నేరుగా అందిస్తున్నారు.
- ప్రాజెక్టుల, ప్రదర్శనల పోటీలను జిల్లాస్థాయి నుంచి జాతీయస్థాయి దాకా నిర్వహిస్తారు. వీటిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేస్తారు.
- ఈ పథకం వల్ల విద్యార్థుల్లోని వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రోత్సాహం లభిస్తోంది.
- విజ్ఞానశాస్త్ర రంగంలో అవకాశాలను వినియోగించుకునేలా సిద్ధం చేయడం.

60 సృజనశీల ప్రాజెక్టుల ఎంపిక..

ఇన్‌స్పైర్ మనక్ పథకం కింద ఇకపై ప్రతిఏటా పదిలక్షల(ప్రాజెక్టులు, ప్రదర్శనలు) ఆలోచనల నుంచి ఉత్తమమైన ఒక లక్ష ఆలోచనలను ఎంపిక చేస్తారు. ఎంపికైన ప్రాజెక్టులకు గత ఇన్‌స్పైర్ మాదిరిగానే జిల్లా నుంచి జాతీయస్థాయి దాకా పోటీలు నిర్వహిస్తారు. జాతీయస్థాయిలో ఎంపికైన వాటికి రూ.20 వేల నగదును ప్రాజెక్టును మరింతగా తీర్చిదిద్దేందుకు అందిస్తారు. వీటిల్లోనూ ఉత్తమమైన 60 ప్రదర్శనలను దిల్లీలో జరిగే ఆవిష్కరణల పండుగలో ప్రదర్శిస్తారు. విద్యార్థులు సృజనాత్మకమైన, వినూత్నమైన అంశాలతో ప్రాజెక్టులను రూపొందించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా కృషి చేయాలని సైన్స్ కమ్యూనికేటర్ డాక్టర్ గురునాథరావు సూచించారు.

ఆసుపత్రిలో ప్రసవాలు పెంచాలి

డీసీహెచ్ఎస్ డాక్టర్ సంజీవయ్య

నర్సంపేట, న్యూస్‌టుడే: నర్సంపేట ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని ప్రభుత్వ ఆసుపత్రుల సేవల జిల్లా సమన్వయకర్త(డీసీహెచ్ఎస్) డాక్టర్ సంజీవయ్య ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగుల వార్డులను తిరిగి పరిశీలించిన ఆయన ప్ర కేసుల, ఇతర రోగుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను గతంలో కంటే తగ్గడంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇక నుంచి ఆసుపత్రిలో ప్రసూతి కేసుల సంఖ్యను పెంచాలని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ అనుమతి లేకుండా ప్రసూతి కోసం ఆసుపత్రికి వచ్చిన వారిని వరంగల్ ఆసుపత్రులకు సిఫార్సు చేయొద్దని ఆదేశించారు. ప్రభుత్వం అమ్మఒడి, కేసీఆర్ కిట్టు పథకం ప్రారంభించాక అన్ని ఆసుపత్రిలో ప్రసూతీల సంఖ్య పెరిగితే ఇక్కడ గతంలో కంటే ప్రసూతీలు తగ్గడంపై వైద్యులను ప్రశ్నించారు. ఆసుపత్రికి జననీ సురక్ష యోజన(జేఎస్‌వై)తో పాటు అందుబాటులో ఉన్న నిధులు ఉపయోగించి అవసరమైన మందులు కొనుగోలు చేయాలని, మందులు లేవనే మాట రోగులకు చెప్పొద్దని ఆదేశించారు. ఆసుపత్రిలో ఇద్దరు గైనకాలజిస్టులు నియమిస్తామని అందు కోసం నియామక ప్రకటన(నోటిఫికేషన్) ఇవ్వనున్నట్లు తెలిపారు.

కోదండరాం అరెస్టు హేయమైన చర్య

నర్సంపేట, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కోదండరాంను అరెస్టు చేయడం హేయమైన చర్య అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్ అన్నారు. నర్సంపేటలో ఆదివారం ఐకాస జిల్లా కన్వీనర్ బోనగాని రవీందర్ అధ్యక్షతన జరిగిన ఆసంఘం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ప్రజలెదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొనేందుకు రాజకీయ ఐకాస రాష్ట్ర ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అమరవీరుల స్ఫూర్తి యాత్ర చేస్తుంటే సీఎం కేసీఆర్ నియంత పాలన సాగిస్తూ ఆయాత్రను అడ్డుకుని అరెస్టు చేయడం దారుణమన్నారు. కోదండరాం ప్రభుత్వం అమలు చేస్తున్న సమగ్ర వ్యవసాయ విధానం, ఉచిత విద్య, వైద్యం, నిరుద్యోగం, 2013 భూసేకరణ చట్టం వంటి వాటిపై సద్విమర్శలు చేసి లోపాలను ఎత్తిచూపితే వాటికి సమాధానం చెప్పలేని స్థితిలో ప్రభుత్వం అసహనానికిలోనై దాడులకు, అరెస్టులకు పూనుకుంటోందని విమర్శించారు. కోదండరాం అరెస్టును ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన పద్ధతులను మార్చుకోవాలని లేకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

పురాతన సమాధుల గుర్తింపు



రాతి సమాధిని చూపిస్తున్న రత్నాకర్ రెడ్డి

కొడకండ్ల, న్యూస్‌టుడే: కొడకండ్ల మండలం మొండ్రాయి శివారులోని నాగుల గుట్టపై పురాతన 'డాల్మన్' సమాధులను గుర్తించినట్లు చరిత్ర పరిశోధకుడు ఆర్.రత్నాకర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. గతంలో బచ్చన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, గుండాల మండలాల్లో శిలాయుగం నాటి డాల్మన్ సమాధులను గుర్తించి వెలుగులోకి తెచ్చినట్లు వివరించారు. తాజాగా మొండ్రాయి శివారులో ఆయన ఆరు డాల్మన్ సమాధులను గుర్తించారు. వాటిలో నాలుగు సమాధులు ధ్వంసం కాగా, రెండు సమాధులు పరిశోధనకు వీలుగా ఉన్నాయని విలేకరులకు వివరించారు. శిలా యుగంలో బండరాళ్లతో శవగదిని నిర్మించి ఉపరితలాన్ని పెద్ద రాతి పలకతో మూసివేస్తారని తెలిపారు. సాధారణంగా ఈ సమాధులను కొండలు, గుట్టల ఉపరితలంపై నిర్మిస్తారన్నారు. మొండ్రాయి శివారులో సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నాగులగుట్టపై ఇలాంటి సమాధులుంటాయని భావించి పరిశోధించగా ఈ సమాధులు వెలుగు చూసినట్లు తెలిపారు. పురాతన సమాధులను రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు

భూపాలపల్లి క్రైం, న్యూస్‌టుడే: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. భూపాలపల్లి డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా కృష్ణకాలనీ ప్రాంతంలోని అంబేడ్కర్ క్రీడామైదానంలో పోలీసులతో 'పరేడ్' నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఆర్డీవో వీరబ్రహ్మాచారి, డీఎస్పీ శ్రీనివాస్ కలిసి పరిశీలించారు. వేడుకల్లో ఎలాంటి లోపాలు రాకుండా చూడాలని పేర్కొన్నారు.



అంబేడ్కర్ క్రీడామైదానంలో పరేడ్ చేస్తున్న పోలీసులు

జలపాతంలో జనహోరు

పోటెత్తిన పర్యాటకులు

వాజేడు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులతో జలపాతం జనహోరుగా మారింది. వరుస సెలవులు రావడంతో బొగత జలపాతం సందర్శనకు పర్యాటకుల తాకిడి పెరిగింది. జలపాతంలో సందర్శకుల సందడితో అటవీ ప్రాంతం జనారణ్యంగా మారింది. ఆదివారం సెలవు కావడంతో సుమారు ఐదు వేల మందికి పైగా పర్యాటకులు అటవీశాఖ సిబ్బంది పేర్కొంటున్నారు. పర్యాటకుల వాహనాలతో అటవీ ప్రాంతం జాతరను తలపిస్తోంది. మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలపాతం నిండుగా ప్రవహిస్తోంది. జలపాతం అందాలను తిలకించిన పర్యాటకులు తన్మయత్వంతో పులకించిపోతున్నారు. జలపాతం వరద నీటిలో చిన్నారుల కేరింతలతో తల్లిదండ్రులు ఆనందపరవశులవుతున్నారు. వరద నీటిలో చిన్నారులు నీటిలో ఆడుకునేందుకు చేస్తున్న మారాం తల్లిదండ్రులకు ఆనందాన్ని కలిగిస్తోంది. దూరప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు పొదల మధ్య, చెట్లకింద భోజనాలను చేస్తున్నారు.

పర్యాటకుడి ప్రాణాలు రక్షించిన రెస్క్యూ టీమ్:

బొగత జలపాతంలో ఉల్లాసం పొందుతున్న పర్యాటకుల అత్యుత్సాహం సందర్శకులకు ఇబ్బందులను కలిగిస్తోంది. వరద నీటిలో మునిగిపోతున్న ఓ పర్యాటకుడిని రెస్క్యూ టీమ్ కాపాడిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. జలపాతం వరద నీటిలో ఈత కొడుతూ మునిగిపోతున్న నర్సంపేటకు చెందిన ఓ వ్యక్తిని రెస్క్యూ టీమ్ సభ్యుడు కొప్పనాతి శ్రీను రక్షించారు. మునిగిపోతున్న సమయంలో తీరానికి చేర్చడంతో ప్రాణాపాయం నుంచి గట్టెక్కినట్లు రెస్క్యూ టీమ్ సభ్యుడు శ్రీను పేర్కొన్నారు. లోతైన వరదనీటిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నా వినిపించుకోని పర్యాటకులు ప్రమాదాలకు గురవుతున్నారు.



బొగత జలపాతంలో పర్యాటకుల కోలాహలం



జలపాతం సందర్శనకు వస్తున్న పర్యాటకులు

ప్రతిభ



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

అంతిమ రుణదాత ఎవరు...?

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయుల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిచ్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

- ☆ భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ. 5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

- ☆ 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పుర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం

బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం

సి) పటిష్టమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.

డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.

ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.

ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ. 2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

- ☆ ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
- ☆ 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
- ☆ కరెన్సీ జారీకీ రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 200 కోట్ల మేర బంగారం, రూ. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

- ☆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
- ☆ పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ

బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం

సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం

డి) ఆదాయ అసమానతలు తగ్గించడం

ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం

ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం

జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

- ☆ పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
- ☆ గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \le R \le N = G \ge T > S$
Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):
Statements: $C > R \le E = T$; $R < Y$; $U \ge E$

2. Conclusions: I. $C > Y$ II. $U \ge Y$

3. Conclusions: I. $U \ge R$ II. $T \le U$

(4-5):
Statements: $P \ge R = B \le S$; $C \le B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \le Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.
Assumptions:
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
Assumptions:
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.
Assumptions:
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Semirıar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net



కృష్ణా ముకుందా మురారీ!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!



ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.



శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.

చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.



ఐదు తేడాలు కనుక్కోండి





కలలుకంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది

- భగవద్గీత

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?

రెండో వ్యక్తి: ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!

- **దండెం రాజయ్య,** డోర్నకల్

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?

గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.

- **ఎం. లింగమూర్తి,** నల్లగొండ

చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?

- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA, MUKUNDA, HRSHIKESHA, MADHAVA, MURLIDHARA, ACYUTA, DAMODARA, MADHUSUDAN

జవాబులు: **చిలిపిప్రశ్న:** గంగా! **చెప్పగలరా:** మాధవుడు
ఐదు తేడాలు కనుక్కోండి: మురళి, నెమలీక, వెన్న, కుండ, కడియం

తల్లీకూతుళ్ల అదృశ్యం

కూసుమంచి, న్యూస్‌టుడే: భర్త వేధింపులు భరించలేక ఓ తల్లి తన నాలుగేళ్ల కుమార్తెతో సహా కనిపించకుండా పోయిన సంఘటన కూసుమంచి మండలంలోని పాలేరులో శనివారం చోటు చేసుకుంది. పాలేరుకు చెందిన షేక్ సలీమ్ భార్య షేక్ రుబీనా తన కుమార్తె సనా తో కలిసి శనివారం మధ్యాహ్నం ఇల్లు వదిలి వెళ్లిపోయింది. ఎంతకీ ఆమె ఆచూకీ లభించపోవడంతో రుబీనా తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా రజబ్‌అలీపేటకు చెందిన షేక్ యాకుబ్‌పాషా, యాకుబ్‌బీల కుమార్తె షేక్ రుబీనాకు పాలేరుకు చెందిన షేక్ ఇబ్రహీం, ఖైరున్‌ల కుమారుడు షేక్ సలీమ్‌తో ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి నాలుగేళ్ల వయస్సు ఉన్న ఒక కుమార్తె ఉంది. భర్త మద్యానికి అలవాటుపడి భార్యను వేధిస్తుండువాడు. శనివారం మధ్యాహ్నం సలీమ్ రుబీనాను కొట్టడంతో ఇక భరించలేక కుమార్తెతో సహా ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయింది. పాలేరు గ్రామస్థులు రుబీనా తల్లి మహబూబ్‌బీకి రాత్రి సమాచారం ఇచ్చారు. ఆమె కుటుంబసభ్యులు బంధువులతో సంప్రదించారు. ఎక్కడా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన అల్లుడి వేదింపులతో కుమార్తె రుబీనా ఇంట్లో నుంచి వెళ్లి పోయిందని ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్నట్లు కూసుమంచి ఎస్‌ఐ కె.రఘు తెలిపారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటి నుంచి తప్పిపోయి భద్రాచలం వచ్చిన 12 ఏళ్ల బాలుడిని భద్రాచలం ఎస్సై ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్సై కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం భద్రాచలంలో తిరుగుతున్న బాలుణ్ని విచారించగా తప్పిపోయినట్లు తెలిసిందని, వరంగల్ జిల్లాలోని హసన్‌పర్తి మండలం శీతంపేటకు చెందిన కృష్ణకాంత్‌గా గుర్తించామని వివరించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అప్పగించినట్లు వివరించారు.



తప్పిపోయిన బాలుణ్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న దృశ్యం

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', **06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు:** అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? **08-30: టాలీవుడ్ టైమ్, 09-00:** ఈనాడు సినిమా: **ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., **01-00: స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), **02-00: అభిషేకం** (డైలీ సీరియల్), **02-30: అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), **03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), **03-30: ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), **06-00: శ్రీభాగవతం** (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), **06-30: ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, **09-30: ఆలీతో సరదాగా:** హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., **10-30: సినీవారం:** (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్

సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
★ ఆయుష్ (ఉ. 9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, **ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా** - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, **ఉ.7.00: వావ్ ఏమి రుచి** – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, **ఉ.9.30: మమ్మీస్ కిచెన్** – రాగి లడ్డులు, **ఉ.9.45:** ప్రముఖ గేయ రచయిత **రఘు కుంచె తో** "చట్‌పట్" – జామకాయ పచ్చడి, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – బ్రౌన్ రైస్ కిరాన్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ** – రాగి కుడుములు, **ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్** - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - ధనియ బర్ఫీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - అరికెల పాయసం, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్)** – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** ఓట్స్ పాయసం, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – ట్రెస్ లిచి, **మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్** – మెంతి పులిహోర, **మ.2.30: చోటా షెఫ్** – స్వీట్ పోహా, **మ.3.15: ఈవారం** – మిక్స్డ్ రవ్వ కిచిడి, **సా.5.15: స్నాక్స్** – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC (TTD): **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: **తడాఖా**, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **బాబు బంగారం**.

maa: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: **చూడాలని ఉంది**, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మేజర్ చంద్రకాంత్**, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: **పటాస్**.

HBO: **ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

పత్తిని ప్రస్తుతం ఆశిస్తున్న తెగుళ్లు - నివారణ చర్యలు

ప్రస్తుతం పత్తిని ఆశిస్తున్న తెగుళ్లను గుర్తించి, నివారణకు చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ జే.హేమంత్ కుమార్, డాక్టర్ ఎన్.కిశోర్‌కుమార్ తెలిపారు.

వేరుకుళ్లు తెగులు: భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు, వర్షం బాగా పడి ముంపునకు గురైనప్పుడు ఈ తెగులు వ్యాప్తి చెంది, లేతాకులు పసుపు రంగుకు మారి ఎండిపోతాయి. ఈ తెగులు పంట అన్ని దశల్లో ఆశిస్తుంది. అర్ధంతరంగా మొక్క పూర్తిగా ఎండిపోవటం దీని లక్షణం. ఒక్క రోజులోనే మొక్క ఎండిపోతుంది. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన మొక్కలు పొలంలో గుంపులుగా ఎండిపోతాయి. దీని నివారణకు, ముందు జాగ్రత్త చర్యగా.. వేసవి కాలంలో పొలాన్ని లోతుగా దున్నాలి. పొలంలో సేంద్రియ పదార్థాన్ని, పశువుల ఎరువును ఎక్కువగా వాడాలి. సిఫారసు మేరకు పొటాష్ ఎరువులను తప్పక వాడాలి. కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండజిమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మావిరిడితో విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లేదా కార్బండాజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల మొదళ్ల చుట్టూ నేలపై పోయాలి. అంతర పంటల సాగుతో కూడా తెగులు తీవ్రతను తగ్గించవచ్చు. పత్తి విత్తే సమయాన్ని మార్చి కూడా తెగుళ్ల బారి నుంచి పంటలను కాపాడుకోవచ్చు.

ఎండు తెగులు: పత్తిని ఆశించే ఎండు తెగులుకు ఫ్యుజేరియం, వర్టిసీలియం వంటి శిలీంధ్రాలు ప్రధాన కారణం. పంటను ఫ్యుజేరియం వడలు తెగులు ఆశించినప్పుడు తెగులు సోకిన మొక్కల ఆకులు వాడిపోయి మొదట ఈనెల మధ్య పసుపు రంగుకు తర్వాత ఎర్రగా మారి ఆకుల కింది నుంచి పైకి ఎండుకుంటూ రాలిపోతాయి. ఈ తెగులు పుష్పించే దశలో ఎక్కువగా కన్పిస్తుంది. కాండాన్ని చీల్చి చూస్తే లోపల నల్లని బూజుతో చారలు కన్పిస్తాయి.

ఆకుమచ్చ తెగులు: పత్తి పంటను ఆశించే తెగుళ్లలో ఆకుమచ్చ తెగులు ప్రధానమైనది.



పత్తి ఆకుపై బ్యాక్టీరియా తెగులు మచ్చలు

ఆల్టర్‌నేరియా, సెర్కోస్పోరా, హెల్మింథోస్పోరియం, శిలీంధ్రజాతులు, జాంతోమోనాస్ ఆకుముడత బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు, బ్యాక్టీరియా ఆకుమాడు తెగులు ప్రధానమైనవి.

ఆల్టర్‌నేరియా ఆకుమచ్చ తెగులు: ఆశించిన మొక్కల ఆకుల మీద గోధుమరంగు మచ్చలు వలయాకారపు సుడులుగా ఏర్పడతాయి. తెగులు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు తర్వాత దశలో కాయల మీద కూడా మచ్చలు ఏర్పడతాయి.

సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు: ఆకుల మీద ముదురు గోధుమ రంగులో గుండ్రని మచ్చలు ఏర్పడి చుట్టూ ఎరుపు రంగు కలిగి మధ్యభాగం తెల్లగా ఉంటుంది. ఈ తెగులు ఎక్కువగా ముదురు ఆకుల మీద పంట చివరి దశలో కన్పిస్తుంది.

హెల్మింథో స్పోరియం ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకుల మీద తేలికపాటి గోధుమరంగు గుండ్రని మచ్చలు ఏర్పడి, మధ్య భాగం బూడిద రంగుతో, చుట్టూ ఎర్రటి అంచులు ఏర్పడతాయి. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన ఆకుల మధ్యలో ఆకారం లేనటువంటి తూటాల వంటి రంధ్రాలతో రాలిపోతాయి.

ఆకుమచ్చ తెగుళ్ల అదుపు: తెగులు ఆశించిన భాగాలను పీకి నాశనం చేయాలి. లీటరు నీటికి ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా కాప్టాన్ + హెక్సాకొనజోల్ 1 గ్రా. 2-3 సార్లు 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. పొలాన్ని ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలి. తప్పనిసరిగా నత్రజని పొటాష్ ఎరువులను సిఫారసు మేరకు అందించాలి.

బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు: మొక్క వివిధ దశల్లో వివిధ రూపాల్లో కన్పిస్తుంది. ఆకులపై కోణీయాకారంలో నూనె రంగు మచ్చలు ఏర్పడి తర్వాత నల్లగా మారి మూడో దశలో ఆకుల ఆనెల ద్వారా తెగులు వ్యాపించి నల్లగా మారుతుంది. తెగులు ఉధృతంగా ఉన్నప్పుడు కొమ్మలకు కూడా వ్యాపించి కొమ్మలు నల్లగా మారతాయి. దీనినే బ్లాక్ ఆర్మ్ అని పిలుస్తారు. తెగులు ఉధృతి ఎక్కువైతే ఆకు పండి రాలిపోతుంది. తెగులు పువ్వులకు, కాయలకు సోకినప్పుడు పరిపక్వత చెందకుండానే రాలిపోతాయి.

ఈ తెగులు నివారణకు.. తెగులు సోకిన మొక్కలను, పీకి నాశనం చేయాలి. పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. కిలో విత్తనానికి 10 గ్రా. సుడోమోనాస్ ఫ్లోరెసెన్స్‌తో విత్తనశుద్ధి చేయాలి. ఉధృతిని బట్టి 3-4 సార్లు 15 రోజుల వ్యవధిలో 10 లీ. నీటికి స్ట్రెప్టోసైక్లిన్ లేదా పోషామైసిన్ 1 గ్రా., + కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. కలిపి పిచికారీ చేయాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

దేవుడా.. ప్రసాదాల్లో కక్కుర్తి



రామన్నపేట, న్యూస్‌టుడే

ఆలయాల్లో ప్రసాదాన్ని కళ్లకు అద్దుకొని, మొక్కిన తర్వాతే భక్తులు స్వీకరిస్తారు. ఏ ఆలయమైనా పులిహోర, లడ్డూ ప్రసాదాలను కొనుక్కొని ఇష్టంగా తింటారు. కుటుంబ సభ్యులు, బంధువులకు ఇవ్వాలని భక్తిశ్రద్ధలతో తీసుకెళ్తారు. గుడికెళ్లాం.. దేవుడి ప్రసాదమని ఎంతో సంతోషంగా వారికి అందిస్తారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ప్రసాదాల తయారీలో దేవాదాయ అధికార్లు.. సిబ్బంది కమీషన్ల కోసం కక్కుర్తి పడుతున్నారు. తయారీలో కనీస నాణ్యత, ప్రమాణాలు పాటించడం లేదని ఎవరైనా ఫిర్యాదుచేస్తే తేలిగ్గా తీసుకుంటారు. అయితే రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ నియమించిన ఆడిటర్ తనిఖీల్లో ప్రసాదాల పేరుతో సాగుతున్న అక్రమాలు వెలుగుచూశాయి. ప్రసాదం విక్రయాల లెక్కలు పారదర్శకంగా లేవని గుర్తించారు. ఇదే విషయాన్ని కమిషనర్‌కు నివేదికగా సమర్పించిట్లుగా తెలిసింది.'

దేవుడికి నైవేద్యం పెట్టేందుకు భక్తులు ఇష్టపడి బియ్యం, నూనె, నెయ్యి, జీడిపప్పు, కిస్‌మిస్ ఇతరత్రా వస్తువులను ఇస్తున్నారు. అన్నదానం, పులిహోర ప్రసాదం తయారులో దాతలు భారీగా బియ్యం, నగదు, వస్తువులను అందిస్తున్నారు. విరాళాల ద్వారా వచ్చిన వస్తువులతోనే పులిహోర, లడ్డూ ప్రసాదాలను చాలా ఆలయాల్లో తయారు చేస్తున్నారు. అయితే దాతలు ఇచ్చిన వస్తువుల వివరాలను రిజిస్టర్‌లో నమోదుచేయకుండా బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసినట్లుగా అధికారులు, సిబ్బంది లెక్కలు రాస్తున్నారు. దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం ఆలయాలకు భక్తులు ఇచ్చే నగదు, వస్తువులకు తప్పకుండా రసీదు ఇవ్వాలి. వాటి వివరాలు దేవస్థానం స్టాకు రిజిస్టర్‌లో నమోదుచేయాలి. మేడారం, భద్రకాళి, ఐనవోలు, కురవి దేవాలయాల్లో ఈ విధానం అమలు కావడంలేదని ఆడిటర్ లక్ష్మీనారాయణ పరిశీలనలో వెలుగుచూసింది. ప్రసాదాల తయారీ ఖర్చులు, భక్తులకు విక్రయంచిన లెక్కల వివరాలు పారదర్శకంగా లేవని గుర్తించారు. నెలవారీ రికార్డులను పరిశీలిస్తే చాలా వరకు తప్పిదాలు బయటపడినట్లుగా తెలిసింది. దేవాలయాల్లో ప్రసాదాల తయారీ, అన్నదానం కోసం భక్తుల నుంచే పెద్ద మొత్తంలో విరాళాలు వస్తున్నాయి. దేవస్థానం అధికారులు, ఉద్యోగులు అవే వస్తువులను బయట కొనుగోలు చేసినట్లుగా తప్పుడు రసీదులు సృష్టించి పొందుపర్చుతున్నట్లుగా తెలిసింది. ప్రసాదాల తయారీ కోసం ముడి సరకులను గత కొన్నేళ్లుగా ఒకే కాంట్రాక్టర్‌కు టెండర్ ద్వారా ఖరారు చేస్తున్నట్లుగా ఆడిటర్ గుర్తించినట్లు సమాచారం. దేవాలయాల్లో ఆడిటింగ్ లోపాలతో పాటు, ప్రసాదాల పేరుతో జరుగుతున్న అక్రమాలపై దేవాదాయ శాఖ కమిషనర్‌కు ప్రత్యేకంగా నివేదిక సమర్పించినట్లు తెలిసింది.

దేవాలయాల వారీగా వివరాలివిగో..

తెలంగాణ ఇంద్రకీలాద్రిగా పేరుగాంచిన శ్రీభద్రకాళి దేవాలయంలో ప్రసాదాల తయారీ కోసం ముడి సరకులను హైదరాబాద్‌కు చెందిన ఓ కాంట్రాక్టర్ సరఫరా చేస్తారు. కొన్నేళ్లుగా అతనికే టెండర్ కేటాయిస్తున్నారు. పులిహోర, లడ్డూ ప్రసాదం కోసం బియ్యం, నూనె, శనగపిండి, చక్కెర, యాలికులు, బాదంపప్పు, నెయ్యి తదితర వస్తువున్నీ కాంట్రాక్టర్ ద్వారా ఆలయానికి చేరుతున్నాయి. నెలకు రూ.3 లక్షల వరకు చెల్లింపులు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం సదరు కాంట్రాక్టర్ రూ.10 లక్షలు డిపాజిట్ చేయాలి. ప్రసాదాల తయారీకి వినియోగించే వస్తువుల్లో నాణ్యతలేకపోతే డిపాజిట్‌ను జప్తు చేసుకునే అవకాశం ఆలయ ఈవోకు ఉంటుంది. అయితే కొన్నేళ్లుగా డిపాజిట్ తీసుకోవడం లేదు. ఏమని అడిగితే దేవాదాయ శాఖ కమిషనరేట్ నుంచి ఒత్తిళ్లు అని చెబుతున్నారు.

★ ఐనవోలులోని శ్రీమల్లికార్జుస్వామి జాతర సంక్రాంతి నుంచి ఉగాది వరకు జరుగుతుంది.

దాతల విరాళాలకు ఆలయాల్లో లెక్కల్లేవు..

ఆడిటింగ్‌లో వెలుగు చూసిన వైనం

సాధారణ రోజుల్లోనూ భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. ఆలయంలో పులిహోర, లడ్డూ ప్రసాదం తయారీ కోసం బియ్యం ఇతర వస్తువులు దాతలు ఇస్తున్నారు. వీటికి సంబంధించిన వివరాలను ఓ ఉద్యోగి స్టాకు రిజిస్టర్‌లో సక్రమంగా నమోదు చేయడం లేదని తెలిసింది. ప్రసాదాల విక్రయాల వివరాలను రికార్డుల్లో తప్పులతడకగా ఉన్నట్లు ఆడిటర్ పరిశీలనలో తేలింది. దాతలు, భక్తులు సమర్పించే బియ్యం వివరాలు సైతం సరిగా లేవని తెలిసింది.

★ మేడారంలోని సమ్మక్క-సారలమ్మ జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. లక్షలాదిగా భక్తులు వస్తారు. సాధారణ రోజుల్లో కూడా భక్తుల సంఖ్య అధికంగానే ఉంటుంది. దాతలు, భక్తులు సమర్పించిన బియ్యం, ఇతర వస్తువుల వివరాలను స్టాకు రిజిస్టర్‌లో నమోదు చేయడం లేదని సమాచారం. ప్రసాద విక్రయల వివరాలు పారదర్శకంగా లేవని ఆడిటర్ పరిశీలనలో తేలింది. వీటిన్నిటిని సరిచేయాలని ఆడిటర్ లక్ష్మీనారాయణ దేవస్థానం అధికారులకు సూచించినట్లు తెలిసింది. ఇక కురవి దేవాలయంలో కూడ ఇదే విధమైన పరిస్థితి నెలకొందని తెలిసింది.





భద్రి తటాకాంజనేయస్వామి ఆలయంలో కలశాలకు పూజలు

వైభవంగా సురభి యాగం

గో సంరక్షణ కోసం ప్రతిజ్ఞ

రంగంపేట, న్యూస్‌టుడే: భద్రకాళి దేవస్థానం దత్తత ఆలయమైన భద్రి తటాకాంజనేయస్వామి దేవాలయంలో బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రకృతి పరమాత్మయిన, పంచభూతాత్మకుడైన పరమేశ్వరున్ని ప్రసన్నం చేసుకోవడం, గో సంరక్షణ కోసం ఆదివారం సురభి యాగాన్ని వైభవంగా నిర్వహించారు. భద్రకాళి దేవస్థానం ప్రధానార్చకుడు భద్రకాళి శేషు, బ్రాహ్మణ సేవా సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ విశ్వనాథరావు ప్రత్యేక పూజలతో గో సంరక్షణ సురభి యాగాన్ని ప్రారంభించారు. ఐదు యజ్ఞగుండాలను వైదిక బ్రాహ్మణుల వేదోక్తంగా వరుణ దేవుని కటాక్షం కోసం గణపతి నవగ్రహ రుద్ర హోమాలు జరిపించారు. అనంతరం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, జీవన విధానానికి గోవులు ప్రతిబింబమని చెప్పారు. సకల ప్రాణకోటికి జీవనాధారమైన గోవులను సంరక్షించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. డాక్టర్ విశ్వనాథరావు మాట్లాడుతూ బ్రాహ్మణ జీవన విధానంలో ఎన్నో మార్పులు సంభవిస్తున్నాయని, పాశ్చాత్య ధోరణిలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని అధిగమించడానికి కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో గంగు భానుమూర్తి, వల్లూరి పవన్‌కుమార్, దండాపంతుల గోపినాథ్‌శర్మ, కుటుంబ వెంకటరమణారావు, వెన్నెంరాజు వినయ్‌కుమార్, కులకర్ణి వెంకట్‌రావు, పెండ్యాల వైద్యనాథరావు, బండారు రాంప్రసాద్, వేద పండితులు జగన్మోహన్‌శర్మ, ఐనవోలు అనంతమల్లయ్య శాస్త్రి, టక్కర్సు సత్యం, భద్రి తటాకాంజనేయస్వామి దేవస్థానం అర్చకుడు పవన్‌కుమార్ శర్మ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

సమాజమంతా కలిసి పనిచేస్తే దేశం అమృత భాండాగారమే!

సీబీఐ పూర్వ జేడీ లక్ష్మీనారాయణ

న్యూశాయంపేట, న్యూస్‌టుడే: సమాజమంతా కలిసికట్టుగా పనిచేసినపుడే భారతదేశం అమృతభాండాగారం అవుతుందని సీబీఐ పూర్వ జేడి, మహారాష్ట్ర అదనపు డీజీపీ వీవీ.లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు. హంటర్‌రోడ్డులోని సులక్ష్య సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీవ్యాస ఆవాస ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటుచేసిన వివేకానంద గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఆ సంస్థ అధ్యక్షుడు మండువ సంతోష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మీలో ఉన్న శక్తిని మీరు గుర్తిస్తే.. ఏమి కావాలనుకుంటే అది అవుతారని అందుకు పట్టుదల అవసరమన్నారు. విద్యార్థులు ఉన్నతమైన ఆశయంతో ముందుకు వెళ్లాలని, అందుకు నిరంతరం శ్రమించాలని హితవు పలికారు. మనం ఎక్కడ పుట్టామన్నది కాదు.. ఎక్కడికి చేరామన్నదే ముఖ్యమని ఆ దృష్టితో రాణించాలన్నారు. అబ్దుల్ కలాం పేద కుటుంబంలో జన్మించి రాష్ట్రపతిగా పనిచేశారని, దరిపల్లి రామయ్య పేదకుటుంబంలో జన్మించారని అలాంటి వ్యక్తి నేడు పద్మశ్రీ అవార్డు పొందారని గుర్తుచేశారు. మన ఉన్నతికి పేదరికం అడ్డుకాదని ఉద్బోధించారు. ఉపాధ్యాయులు కృషి ఉంటేనే ఉత్తమ సమాజం ఏర్పడుతోందన్నారు. దీజుబాయి రచించిన 'పగటి కథలు' పుస్తకాన్ని ఉపాధ్యాయులు చదవాలని కోరారు. యువత సినిమా హీరోలను కాకుండా విద్యావేత్త చుక్కా రామయ్య, వనజీవి రామయ్యను రోల్‌మోడల్‌గా తీసుకోవాలని సూచించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి రామయ్య మాట్లాడుతూ గ్రంథ పఠనం ద్వారా మనస్సుకు పదును పెట్టాలన్నారు. ఆకాశంలో ఓజోన్ పొర దెబ్బతింటోందని శాస్త్రవేత్తలు చెబుతున్నందున అందరి మతం హరిత(గ్రీన్) మతం కావాలని ఆకాంక్షించారు. కరెన్సీ ముద్రణలో మొక్కలు నాటే చిత్రాలను పెట్టాలని కోరారు. వన సృష్టి వాహనాన్ని ఏర్పాటుచేసి విరివిగా మొక్కలు నాటించేందుకు ప్రభుత్వం కృషిచేయాలన్నారు. విద్యావేత్త చుక్కా రామయ్య మాట్లాడుతూ వివిధ దేశాల్లో మాదిరిగానే ప్రతి పాఠశాల, కళాశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటుచేయాలన్నారు. గ్రంథాలయాల్లో సామాజిక స్పృహ తెచ్చే పుస్తకాలను ఏర్పాటుచేయాలన్నారు. తెలంగాణకు వరంగల్ నిధి అని తనకు వరంగల్‌తో అనేక అనుబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో నిట్ డైరెక్టర్ రాంచంద్రా రెడ్డి, వ్యాస అవాసం ప్రతినిధి భిక్షపతి, కౌశిక్ భూపతి, శాంత, సాయి హృదయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీనారాయణ, దరిపల్లి రామయ్య, చుక్కా రామయ్య చేతుల మీదుగా ఆవరణలో పండ్ల మొక్కలను నాటించారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

17న పెరుకవాడలో బొడ్రాయి ప్రతిష్ఠాపన

శివనగర్, న్యూస్‌టుడే: పెరుకవాడలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఈనెల 17న నిర్వహించాలని సమైక్యంగా నిర్ణయించారు. ప్రతిష్ఠాపన అంశం వివాదాస్పదంకాగా ఆదివారం మేయర్ నరేందర్ నివాసానికి వచ్చిన ఎమ్మెల్యే కొండా సురేఖ, ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావులతో బొడ్రాయి కమిటీ ప్రతినిధులు భేటీ అయ్యారు. మేయర్, కొండా దంపతులతో బొడ్రాయి ప్రతిష్ఠాపనపై చర్చించారు.